


రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ
తెలంగాణ, హైదరాబాదు



F

# తెలుగు సుధ - 1

## తెలుగు వాచకం

## తొమ్మిదో తరగతి

(ద్వితీయ భాష)

తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ
హైదరాబాదు

తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

# విద్యార్థులకు సూచనలు

పిల్లలూ!...

- మీరందరూ ధారాళంగా చదవగలగాలి. తెలిసిన దాని గురించి సొంతంగా రాయగలగాలి. ఒకవేళ మీరు చదవడం, రాయడం చేయలేకుంటే మీ ఉపాధ్యాయుడి సాయంతో చదవడం, రాయడం నేర్చుకోండి.
- మీకోసం మీరు నేర్చుకోవలసిన అంశాలను దృష్టిలో పెట్టుకొని తెలుగు పుస్తకాన్ని రూపొందించారు. మీ పుస్తకంలో మీరు సాధించాల్సిన సామర్థ్యాల గురించి ఒక పేజీలో ఇచ్చారు. విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి మీరు వీటిని చేయగలగాలి. వాటిని చదవండి.
- ప్రతి పాఠం ప్రారంభంలో చిత్రం / పేరా / సంఘటన / పద్యం ఉంటుంది. వాటి గురించి మాట్లాడండి. ప్రశ్నలకు జవాబులను చెప్పండి.
- 'విద్యార్థులకు సూచనలు' అనే గడిలోని సూచనలు చదివి అర్థం చేసుకొని పదాల అర్థాలు తెలుసుకోండి.
- మీ ఉపాధ్యాయుడు పాఠంలోని విషయం గురించి బోధించేటప్పుడు తప్పనిసరిగా మీకు తెలియని పదాలు, వాక్యాలు, విషయాల గురించి ప్రశ్నించండి, చర్చించి తెలుసుకోండి.
- తరగతిగదిలో చర్చలు జరుగుతున్నప్పుడు, జట్టుపనులు నిర్వహిస్తున్నప్పుడు మీరు కూడా పాల్గొనాలి, మాట్లాడాలి, అవసరం అయితే ప్రశ్నించాలి.
- పాఠం తర్వాత 'ఇవి చేయండి' అనే పేరుతో అభ్యాసాలు ఉన్నాయి. వీటిని మీరు సొంతంగా చేయాలి. ప్రశ్నలకు మీరే ఆలోచించి సొంతంగా జవాబులు రాయాలి. ఎట్టి పరిస్థితుల్లో గైడ్లు, స్టడీ మెటీరియల్, ప్రశ్నల జవాబులు చూసి రాయకూడదు. ఒకవేళ అలా రాస్తే ఫార్మేటివ్ మూల్యాంకనంలో మీకు మార్కులు ఇవ్వరు.
- పాఠంలోని ప్రాజెక్టుపనులను, ప్రశంసకు సంబంధించిన అంశాలను మీరు మీ మిత్రుల సహాయంతో చేయవచ్చు. వీటిని ఎలా చేయాలో మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోండి. వీటిని చేసిన తర్వాత మీరు ఎలా చేసారు? ఏం చేసారు? ఏం నేర్చుకున్నారు మీరే సొంతంగా చెప్పాల్సి ఉంటుంది.
- సృజనాత్మకతలోని అంశాలను ఎలా చేయాలో తరగతిగదిలో మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోండి. మీరు తరగతిలో రాసి చూపాలి. దీనిపైన చర్చ జరిగిన తర్వాతనే మీ నోటుపుస్తకాలలో రాయాలి.
- చదవడం, పదజాలంలోని అభ్యాసాలను మీరే సొంతంగా చేయండి. చేయలేని వాటి గురించి మాత్రమే ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోండి.
- అభ్యాసాలలో ఇచ్చిన 'భాషను గురించి తెలుసుకుందాం'లోని వ్యాకరణాంశాలు మీకు అర్థంకావడానికి మొదట ఉదాహరణలు ఇచ్చారు. వాటి ఆధారంగా మీకు అర్థమయ్యేలా సూత్రాన్ని ఇచ్చారు. కాబట్టి ఉదాహరణలను జాగ్రత్తగా పరిశీలించి వాటిని విశ్లేషించి సూత్రాన్ని తెలుసుకోండి.
- ప్రతిపాఠంలో చివరకు 'నేనివి చేయగలనా?' అనే పేరుతో పట్టికలో కొన్ని వాక్యాలు ఉన్నాయి. ఒక్కొక్క వాక్యాన్ని చదవండి. చేయగలిగితే 'ఔను' వద్ద చేయలేకుంటె 'కాదు' వద్ద '✓' పెట్టండి. వీటిలో మీరు చేయలేనివాటి గురించి మీ ఉపాధ్యాయుడి సహాయంతో పునరభ్యాసం చేయండి.
- ఉపవాచకం పాఠాలను మీరే సొంతంగా చదవండి. వాటి గురించి మాట్లాడండి.
- పాఠాలకు సంబంధించిన ఇతర పుస్తకాలను, గ్రంథాలను పాఠశాల గ్రంథాలయానికి వెళ్ళి అడిగి తీసుకొని చదవండి.
- మీరు తప్పనిసరిగా నిఘంటువును ఉపయోగించడం అలవాటుచేసుకోండి. వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, కథల పుస్తకాలు వంటివి చదవడం అలవాటుగా చేసుకోండి.
- కొన్ని పాఠాలలో నాటకీకరణ చేయడం, ఏకపాత్రాభినయం చేయడం, గేయాలను రాగంతో పాడడం - అభినయంచేయడం, పద్యాలను కంఠస్థం చేసి రాగాలతో పాడడం వంటిది ఉన్నాయి. వీటిని మీరు తప్పనిసరిగా సాధనచేయండి.
- మీరు తప్పనిసరిగా వ్యాసాలు, లేఖలు, నినాదాలు, కరపత్రం, సంభాషణ, పోస్టరు తయారీ వంటివి రాయగలగాలి.
- సృజనాత్మకతలోని అంశాలను మీరు రాసిన తర్వాత ఒక పుస్తకరూపంలో సంకలనంచేసి తరగతిలో ప్రదర్శించండి.

# తెలుగుతోట

- కందుకూరి వీరభద్రరావు

ఎంత చక్కనిదోయి ! ఈ తెలుగు తోట
ఎంత పరిమళమోయి ! ఈ తోట పూలు
ఏ నందనము నుండి
యీ నారు తెచ్చిరో!
ఏ స్వర్ణదీ జలము
లీ మడుల కెత్తిరో!
ఇంత వింతల జాతు లీ తోటలో పెరుగు
ఈ తోట యేపులో నింత నవకము విరియు!
ఏ యమృత హస్తాల
ఏ సురలు సాకిరో
ఏ యచ్చరలమురువు
లీ తీరు దిద్దెనో!
ఈ పూల పాలలో నింత తీయందనము!
ఈ లతల పోకిళ్ళ కింత ఒయ్యారమ్ము!
ఏ మహత్తర శక్తు
లీ తోటలో గలవొ!
ఏ దివ్య తేజమున
కీ పూలలో నెలవొ
ఈ తోటపై గాలి యింతమెయి సోకెరా!
ఈ నీరసిలు బ్రదుకె యింత చివురింపనా!
మాయమ్మ వలపు వలె
రవి బింబ దీప్తివలె
హిమనగోన్నతి వోలె
ఋషివాక్కు మహిమవలె
నా యెడందను రేపు నా తెలుగు తోటలో
పాడుకొన నిండోయి ! పలవింపనిండోయి!

# తెలుగు సుధ - 1

## తెలుగు వాచకం (ద్వితీయభాష)

## తొమ్మిదో తరగతి


**సంపాదకులు**

**డా॥ పోరంకి దక్షిణామూర్తి ,** విశ్రాంత ఉపసంచాలకులు, తెలుగు అకాడమి, హైదరాబాద్

**డా॥ దహగాం సాంబమూర్తి ,** విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయవిద్యాకళాశాల, వరంగల్లు

**డా॥ ఆశావాది ప్రకాశరావు,** విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పెనుకొండ, అనంతపురం

**డా॥ నోరి రాజేశ్వరరావు,** ఉపన్యాసకులు, శ్రీఖండవల్లి లక్ష్మీరంజనం, ప్రాచ్యకళాశాల, నల్లకుంట, హైదరాబాద్

**విషయనిపుణులు**

**శ్రీ సువర్ణ వినాయక్**
కో-ఆర్డినేటర్, విద్యాప్రణాళిక,
పాఠ్యపుస్తక విభాగం, రాష్ట్ర విద్య,
పరిశోధన, శిక్షణ సంస్థ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

**డా॥ బూదాటి వేంకటేశ్వర్లు**
ప్రొఫెసర్
తెలుగు శాఖాధిపతి,
ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం,
చిత్తూరు జిల్లా.

**డా॥ డి. చంద్రశేఖర రెడ్డి**
విశ్రాంత ప్రధానాచార్యులు,
ఆంధ్ర సారస్వత పరిషత్తు
ప్రాచ్యకళాశాల,
హైదరాబాద్.

**సమన్వయకర్తలు**

**శ్రీ వొజ్జల శరత్ బాబు,** తెలుగు పండితులు, ప్ర.ఉ.పా., పోలీస్ బాయిస్, అంబర్‌పేట్, హైదరాబాద్.

**శ్రీ పల్లెర్ల రామమోహన రావు,** యస్.ఎ.-తెలుగు, జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్.

**పాఠ్యపుస్తక అభివృద్ధి, ప్రచురణ సమితి**

**శ్రీ ఎ.సత్యనారాయణ రెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
హైదరాబాద్.

**డా॥ ఎన్. ఉపేందర్ రెడ్డి**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక,
పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
హైదరాబాద్.

**శ్రీ బి. సుధాకర్**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
హైదరాబాద్.



**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**


విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించండి
హక్కులను పొందండి

**'దేశభాషలందు తెలుగు లెస్స'**




తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

© Government of Telangana

*First Published 2013*
*New Impressions 2014, 2015*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

# ముందుమాట

భాష ఆలోచనలకు ఉపకరించే సమర్థవంతమైన సాధనం. పిల్లలు జన్మతః అనేక భాషలను నేర్చుకొనే సామర్థ్యాన్ని కలిగి ఉంటారని భాషా శాస్త్రవేత్తల సిద్ధాంతం. పాఠశాలకు రాకముందే పిల్లలు తమ గృహ వాతావరణంలోని, పరిసరాల్లోని భాషను ఎంతో సులువుగా గ్రహించి వినియోగిస్తూనే ఉంటారు. బాల్యంలోనే ఒకటికంటె ఎక్కువ భాషలను అలవరచుకొని వినియోగించే సమర్థత పిల్లలందరికీ ఉంటుంది.

ప్రాథమిక స్థాయిలో మాతృభాషను అభ్యసిస్తూ ఎలిమెంటరీ స్థాయిలో ద్వితీయభాషను అభ్యసించడానికి త్రిభాషా సూత్రం నిర్దేశిస్తున్నది. దాని కనుగుణంగానే ఎలిమెంటరీ స్థాయి పాఠ్యపుస్తకాల రూపకల్పనను ప్రభుత్వం 2011-12లో ప్రారంభించింది. అందులో భాగంగా ద్వితీయ భాషగా తెలుగుకోసం 'తేనె చినుకులు' అనే పేరుగల పాఠ్యపుస్తకాలద్వారా చదవడం, రాయడం వంటి ప్రాథమిక సామర్థ్యాలను 6, 7, 8వ తరగతుల్లో పొందిన పిల్లలు, భాషలోని నిర్మాణక్రమం, భాషామాధుర్యాన్ని పొందడానికి తొమ్మిదో తరగతిలోకి ప్రవేశిస్తారు. దాని కనుగుణంగానే ఈ నూతన పాఠ్యపుస్తకాన్ని తెలుగు సుధ-1 గా రూపొందించారు. ఉన్నత వైఖరులు, వ్యక్తిత్వ నిర్మాణం, సామాజిక స్పృహ, మానవతా విలువలు, తెలుగు భాషా మాధుర్యం, గొప్పతనం వంటి అంశాలను ప్రాతిపదికగా తీసుకొని దీన్ని తీర్చిదిద్దారు. దీనికి అనుగుణంగానే ప్రాచీన, ఆధునిక సాహిత్యాల నుండి పాఠ్యాంశాలను ఎంపిక చేశారు. భాషలోని వివిధ ప్రక్రియలైన పద్యం, గేయం, వ్యాసం, కథ, సంభాషణ, వచనకవిత, గీతం మొదలైన వాటిని చేర్చారు.

RTE 2009 ప్రకారం పిల్లలందరూ సాధించాల్సిన భాషా సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పాఠం చివర అభ్యాసాలు చేర్చారు. ద్వితీయ భాషా పిల్లలు భాషపట్ల మక్కువ పెంచుకోవటానికి భాషా నిర్మాణాన్ని సులభంగా గ్రహించడానికి వీలుగా, విశ్లేషణాత్మక ధోరణిని, బహుకోణాల్లో అర్థం చేసుకొని ప్రతిస్పందించేలా వీటిని కూర్చటం జరిగింది. ఇవి పిల్లల్లో భాషాభిరుచిని, అవగాహన, నేర్పరితనం, సరైన భాషా నిర్మాణాన్ని పెంపొందించడానికి తోడ్పడుతాయి.

ద్వితీయ భాషా బోధనకు ఉపకరించే వ్యాకరణాంశాల్ని సులభంగా, వివరణాత్మకంగా పొందుపరిచారు. చివర పదాలు-అర్థాలు పేరుతో నిఘంటువును సమర్థవంతంగా ఉపయోగించే విధంగా ఏర్పాటు చేశారు.

ఉపాధ్యాయులు సోపానక్రమం ప్రకారం పాఠ్యబోధన చేయడానికి వీలుగా పాఠాలనిర్మాణాన్ని అమర్చారు. భాషపట్ల అభిరుచి పెంపొందించే విధంగా, ఆలోచింప చేయడం కోసం చిత్రాలు, కార్టూన్లు, గేయాలు, పాటలు మొదలగు వాటిని చేర్చారు. భాషపై ఆసక్తికలగడానికి "చదువు-ఆనందించు" శీర్షికన కథలు, గేయం చేర్చారు. పిల్లలు వీటిని చదివేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి.

పిల్లలు తెలుగు ఉపయోగించడానికి కావలసిన స్వేచ్ఛా వాతావరణాన్ని భాషోపాధ్యాయులు కల్పించాలి. తరగతి గది వాతావరణం తెలుగుబోధనకు అనుకూలంగా మార్చుకోవాలి. అవసరమైతే దానికొరకు వారి మాతృభాషను ఉపకరణంగా చేసుకోవాలి. ఉపాధ్యాయులకు పిల్లల మాతృభాష వాడడం ఇబ్బంది అయినప్పుడు, తెలుగు భాష వచ్చిన పిల్లల సహకారం తీసుకోవాలి. తెలుగులోని జాతీయాల, సామెతల మాధుర్యాన్ని వివరించేలా బోధన జరపాలి. ఈ భాష నేర్చుకోవటంలో పిల్లలు చేసే తప్పులను తప్పులుగా పరిగణించకుండా ఉత్సాహం, ప్రోత్సాహాన్ని కల్పించినప్పుడు ఈ పాఠ్యపుస్తకం భాషా వ్యవహారాల్లో పిల్లలకు ఉపయోగపడుతుంది.

తెలుగు భాషా సంబంధమైన కథలు, నాటకాలు, గేయఖండికలు, కథాగేయాలు, నీతివాక్యాలు మొదలగు వాటికి సంబంధించిన పుస్తకాలను, తెలుగు కవులకు సంబంధించిన విశేషాలను చదివేలా ప్రోత్సహించాలి.

దీని రూపకల్పలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులకు, విషయనిపుణులకు, ఉపాధ్యాయులకు, ఉపన్యాసకులకు, సమన్వయకర్తలకు, డి.టి.పి., లే-ఔట్ చేసినవారికి, పాఠ్యప్రణాళికావిభాగ సభ్యులకు అభినందనలు. పాఠ్యపుస్తక రూపకల్పనలో సహకారమందించిన ఢిల్లీ విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ రమాకాంత్ అగ్నిహోత్రిగారికి కృతజ్ఞతలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్తు అభ్యసనానికి అవసరమైన పాటవాన్ని, సామర్థ్యాలను పెంపొందిచడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 18-10-2012
స్థలం : హైదరాబాద్.

సంచాలకులు
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణసంస్థ, హైదరాబాద్.



తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

# ఉపాధ్యాయులకు సూచనలు

- పాఠ్యపుస్తకాన్ని ఉపయోగించడానికి ముందు పాఠ్యపుస్తకం ద్వారా ఆశించే సామర్థ్యాలను, ముందుమాటను, విషయసూచికను తప్పనిసరిగా చదవాలి.
- ద్వితీయ భాష తెలుగు బోధనకు వారానికి మూడు పీరియళ్ళ చొప్పున సంవత్సరానికి 110 పీరియళ్ళు ఉంటాయి.
- ఈ పాఠ్యపుస్తకంలో మొత్తం పన్నెండు పాఠాలున్నాయి. వీటిని 100 పీరియళ్ళలో బోధించడానికి అనువుగా రూపొందించారు.
- ఒక్కొక్క పాఠానికి సగటున ఎనిమిది నుండి పది పీరియళ్ళు ఉపయోగించుకోవచ్చు.
- పాఠాన్ని బోధించడానికి, అభ్యాసాల సాధనకు పీరియళ్లు కేటాయించుకోవాలి. పాఠాన్ని బోధించడమంటే "ఉన్ముఖీకరణ" నుండి "ప్రాజెక్టుపని" పూర్తిచేయడం, "నేనివి చేయగలనా?" వరకు అని గుర్తుంచుకోవాలి.
- అభ్యాసాల విషయంలో విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కలిగేలా వివరించాలి. సూచనలనివ్వాలి.
- ప్రతి పాఠంలో "వినడం-మాట్లాడటం" కృత్యాన్ని తరగతి కృత్యంగా నిర్వహించాలి.
- "చదవడం, అవగాహనచేసుకోవడం" మొదలుగాగల కృత్యాలను విద్యార్థులు వైయక్తికంగాను, అవసరమైన చోట్ల జట్టు కృత్యంగాను నిర్వహించాలి.
- పాఠంలోని వివిధ సందర్భాలపైన విద్యార్థి స్పందించేటట్లు విశ్లేషించే విధంగా, సమన్వయపరచుకొనేటట్లు, తనదైన శైలిలో అభివ్యక్తీకరించేటట్లు చూడాలి. అందుకు అనువైన స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించాలి.
- భాషను గురించి తెలుసుకోవడానికి ఉన్న అభ్యాసాలను వివరించేటప్పుడు వీలైనన్ని ఎక్కువ ఉదాహరణలనిస్తూ అవగాహన కల్పించాలి. అవసరాన్ని బట్టి పిల్లల మాతృభాషలోని వాక్యాల ఆధారంగా అన్వయిస్తూ, తులనాత్మకంగా బోధించాలి.
- తెలుగుపై ఆసక్తి, అభిరుచి కలిగించేలా పాఠశాల గ్రంథాలయంలోని తెలుగు సాహిత్యపుస్తకాలను పరిచయంచేసి చదివించాలి.
- ప్రతి పాఠ్యాంశం ముందు పిల్లలకు సూచనలు ఉన్నాయి. వీటిప్రకారం పిల్లలచేత పాఠాన్ని వ్యక్తిగతంగా చదివించాలి. అర్థంగాని పదాల విషయంలో "పదాలు - అర్థాలు" పట్టిక చూసి తెలుసుకొనేలా చేయాలి.
- అవగాహన కొరకై అవసరమైన చోట మాతృభాషలో ఆయాపదాల అర్థాలను వివరించాలి. ఇందుకు విద్యార్థుల సహాయాన్ని తీసుకోవచ్చు.
- పాఠ్యాంశ బోధనలో నాలుగు సోపానాలను గుర్తుంచుకోవాలి.

అ) **ఉన్ముఖీకరణ** : దీని కొరకు చిత్రాలు, వివిధ సంఘటనలు, కథలు, గాయాలు మొదలైనవి ఉన్నాయి. ఇందుకోసం ఒక పీరియడ్ కేటాయించుకోవాలి.

i) చర్చద్వారా ఉన్ముఖీకరణ చేయాలి. విద్యార్థి సృజన గుర్తించాలి.

ii) చర్చ / ప్రశ్నల ద్వారా శీర్షికా ప్రకటన చేయాలి.

iii) అర్థసంగ్రహణ - పఠనకృత్యం : విద్యార్థుల సూచనలననుసరించి విద్యార్థులచే అర్థ సంగ్రహణ చేయించాలి. అందుకై వ్యక్తిగతంగా మౌనపఠనం చేయించాలి. జట్టుకృత్యాన్ని నిర్వహించాలి.

ఆ) **పాఠ్యాంశంపై చర్చ - అవగాహన** : కేటాయించుకోవాలి. ఉపాధ్యాయుడు పాఠ్యాంశంపై అవగాహన కల్గించడానికి చర్చను నిర్వహించాలి.

ఇ) **అభ్యాసాల సాధన** : "ఇవి చేయండి" శీర్షికలోని అభ్యాసాలను పిల్లలకు అవగాహన కల్పించాలి. పిల్లలు సొంతంగా చేసేలా చూడాలి.

ఈ) **అవగాహన పరిశీలన** : నా రోజు బోధించిన అంశాలపై పిల్లల అవగాహనను పరిశీలించాలి.

- ప్రతి పాఠాన్ని ఆ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాల సాధనకు కింది విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలి.

1. పాఠం పేరు :
2. పీరియళ్ళ సంఖ్య :
3. సాధించాల్సిన సామర్థ్యాలు :
4. పీరియళ్ళ వారీ విభజన :

| పీరియళ్ళ సంఖ్య | బోధనాంశం | బోధనా వ్యూహం | బోధన సామగ్రి / వివరాలు |
|---|---|---|---|
| | | | |

5. ఉపాధ్యాయుని తయారీ, అదనపు సమాచారం :
6. ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు :

- నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా పిల్లలప్రగతిని ఎప్పటికప్పుడు సామర్థ్యాల వారీగా అంచనావేయాలి. ప్రత్యేక రిజిష్టర్‌ను ఏర్పాటుచేసుకొని విద్యార్థిని/విద్యార్థుల వ్యక్తిగత ప్రగతిని నిర్ధారిత సామర్థ్యాల వారీగా నమోదు చేస్తూ ఉండాలి.
- నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా జూలై ,ఆగస్ట్, నవంబర్, ఫిబ్రవరి మాసాల్లో నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లల భాగస్వామ్యం పరిశీలన, పాక్షిక అంశాలు, ప్రాజెక్టుపనులు, లఘుపరీక్ష ఆధారంగా పిల్లల ప్రగతిని అంచనావేసి నమోదు చేయాల్సి ఉంటుంది.
- సెప్టెంబర్ / అక్టోబర్, డిసెంబర్ / జనవరి, ఏప్రిల్ మాసాల్లో నిర్వహించే సంగ్రహణాత్మక మూల్యాకనం పరీక్షల కోసం ఉపాధ్యాయులే సామర్థ్యాల ఆధారంగా ప్రశ్నపత్రాలు తయారుచేసుకొని విద్యార్థులను పరీక్షించాలి.
- పాఠశాలలోని అభ్యాసాలను సొంతంగా రాయడం ఆధారంగా పిల్లలు రాసిన అంశాలకు మార్కులు కేటాయించాలి. అట్లే ప్రాజెక్టుపనులు కేటాయించాలి.
- గైడ్లు, స్టడీమెటీరియల్స్ చూసి ప్రశ్నలకు జవాబులు, అభ్యాసాలు రాయడం చేయకూడదు. అలా రాస్తే మార్కులు కేటాయించకూడదు.
- "✻" గుర్తు ఉన్న పద్యాలను విద్యార్థులచేత కంఠస్థం చేయించాలి.
- ఆయా పాఠాలను ఆధారంగా చేసుకొని అవకాశమున్నచోట మానవత్వపు విలువలు, పర్యావరణం, కళలు, పని అనుభవం, జీవవైవిధ్యం మొదలగు వాటిని గురించి పిల్లలతో చర్చించాలి.
- "చదవండి-ఆనందించండి" శీర్షికతో ఉన్న వాటిని పిల్లలే చదివేలా చూడాలి. ఇవి మూల్యాంకనానికి ఉద్దేశించినవి కావు. వాటిలో ఉండే అంశాలను విద్యార్థులు చర్చించేలా అవకాశాలు కల్పించాలి.
- సృజనాత్మక వ్యక్తీకరణ, ప్రశంస, ప్రాజెక్టు పనులలో ఇచ్చిన అంశాలనందరు సాధించటానికి ముందుగా తరగతిలో సూచనలివ్వాలి. అవగాహన కల్పించాలి. తర్వాత పిల్లలను జట్లుగా చేసి, జట్లుగా సాధన చేసేట్లు చూడాలి. ఆ తదుపరి వీటిపైన తరగతిలో ప్రదర్శన జరిగేలా చేయాలి. అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలి. ఆ తర్వాత వాటిని విద్యార్థులు నోటుపుస్తకాల్లో రాసేలా చూడాలి.
- "భాషను గురించి తెలుసుకుందాం"లోని అభ్యాసాలను సరైన ఉదాహరణల ద్వారా అవగాహన కల్పించాలి. అవసరమైతే పిల్లల మాతృభాషలోని ఉదాహరణలతో అన్వయించాలి.
- ప్రాజెక్టుపనిని కేవలం ఒక సామర్థ్యంగా పరిగణించరాదు. దీనిద్వారా నాలుగైదు భాషాసామర్థ్యాలు సాధించబడతాయి.



తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

# వందేమాతరం

- బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# మా తెలుగు తల్లి

- శంకరంబాడి సుందరాచారి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి
గలగలా గోదారి కదిలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచియుండేదాక
రుద్రమ్మ భుజశక్తి మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం - నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ !

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ టాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వెంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.



తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**శ్రీ సువర్ణ వినాయక్,** కో–ఆర్డినేటర్,
విద్యాప్రణాళిక, పాఠ్య పుస్తక విభాగం,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ, హైదరాబాద్.

**శ్రీ పల్లెర్ల రామమోహన రావు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.

**డా॥ దోనెపూడి నరేశు బాబు,** తెలుగుపండితులు,
జి.ప.ఉ.పా., గోస్పాడు, కర్నూలు జిల్లా.

**శ్రీ కొడిచర్ల శంకర్,** ఉపన్యాసకులు,
డైట్, కరీంనగర్ జిల్లా.

**శ్రీదివ్వెల చిన్నారావు,** తెలుగు పండితులు,
మం.ప.ప్రా.ఉ.పా., కూర్మరాజు పేట, విజయనగరం జిల్లా.

**శ్రీ గంగ కాశీనాథ్,** తెలుగు పండితులు,
జి.ప.ఉ.పా., కొత్లాపూర్, మెదక్ జిల్లా.

**శ్రీ ఆకుల వేంకటరాములు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., కోటగల్లి (శంకర్‌భవన్), నిజామాబాద్ జిల్లా.

**శ్రీఅయ్యగారి శ్రీనివాసరావు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., కొనాడ, విజయనగరం జిల్లా.

**శ్రీ వొజ్జల శరత్ బాబు,** తెలుగు పండితులు,
ప్ర.ఉ.పా., పోలీస్ బాయిస్, అంబర్‌పేట్, హైదరాబాద్.

**శ్రీ వి. చెన్నయ్య,** (దోరవేటి) యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., జగద్గిరినగర్, రంగారెడ్డి జిల్లా.

**డా॥ ఎస్. రఘు,**
జడ్.పి.హెచ్.ఎస్, నామవరం, నల్గొండ జిల్లా.

**శ్రీ పి.జనార్దన్ రెడ్డి,** ఉపన్యాసకులు,
డైట్, కర్నూల్ జిల్లా.

**శ్రీ కట్టా శ్రీనివాసరావు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., తాడువాయి, పశ్చిమ గోదావరి జిల్లా.

**శ్రీ ఎ.లక్ష్మణ మూర్తి,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., ఊరుకొండపేట, మహబూబ్‌నగర్ జిల్లా.

**శ్రీ నందిగామ కిశోర్ కుమార్,**
జి.ప.ఉ.పా., ఇప్పటూరు, మహబూబ్‌నగర్ జిల్లా.

**శ్రీ బి.చంద్రశేఖర శర్మ,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., ముస్లాపురం, మెదక్ జిల్లా.

## చిత్రకారులు

**శ్రీ కూరెళ్ల శ్రీనివాసు,**
ప్రధానోపాధ్యాయులు,
జి.ప.ఉ.పా. కుర్మెడు.
నల్లగొండ జిల్లా.

**శ్రీ కె.సురేందర్,**
విశ్రాంత ఉపాధ్యాయులు,
వరంగల్ జిల్లా.

**వడ్డేపల్లి వేంకటేశ్,** కార్టూనిస్టు
ప్రా.పా. సోమవరం, నేరేడుచర్ల
మండలం, నల్లగొండ జిల్లా.

**లే ఔటు & డిజైనింగ్ : ప్రవీణ సుంకర,** హైదరాబాద్.

# విషయసూచిక


| | పాఠం | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పేజీ సంఖ్య |
|---|---|---|---|---|---|
| **యూనిట్-I** | | | | | |
| 1. | దేశమంటే... | దేశభక్తి | గేయం | జూన్ | 1 |
| 2. | లకుముకి పిట్ట | సహకారం | కథ | జూలై | 9 |
| 3. | ఉడుత సాయం | సేవాభావం | పద్యం (ద్విపద) | జూలై | 19 |
| **యూనిట్-II** | | | | | |
| 4. | ప్రకృతి | పర్యావరణం | వ్యాసం | ఆగస్ట్ | 27 |
| 5. | మెట్లు | ప్రగతిపథం | వచనకవిత | సెప్టెంబర్ | 35 |
| 6. | జాబిల్లి | పిల్లల శక్తిసామర్థ్యాలు | వ్యాసం | సెప్టెంబర్ | 45 |
| ✿ | అసదృశుడు | భాషాభిరుచి | కథ | అక్టోబర్ | 56 |
| **యూనిట్-III** | | | | | |
| 7. | ముత్యాల మూట | నైతిక విలువలు | పద్యం | అక్టోబర్ | 57 |
| 8. | పట్టణ సమస్యలు | సామాజిక వృత్తం | సంభాషణ | నవంబర్ | 67 |
| 9. | తెలుగు నేల | తెలుగు నేల గొప్పతనం | గేయం | డిసెంబర్ | 79 |
| ✿ | తెలుగు వెలుగులు | భాషాభిరుచి | గేయం | డిసెంబర్ | 86 |
| **యూనిట్-IV** | | | | | |
| 10. | నేను... చిందుల ఎల్లమ్మను | స్థానిక కళలు | ఆత్మకథ | జనవరి | 87 |
| 11. | గాలిబ్ గీతాలు | వ్యక్తిత్వ వికాసం | గీతం | జనవరి | 97 |
| ✿ | ఇద్దరు మిత్రులు, కోతి-మొసలికథ | భాషాభిరుచి | కథ | ఫిబ్రవరి | 106 |
| 12. | శీతాకాలం | శ్రమసౌందర్యం | పద్యం | ఫిబ్రవరి | 107 |
| | పదాలు - అర్థాలు | | | | 115 |


✿ చదువు - ఆనందించులోని అంశాలు కేవలం చదవడానికి ఉద్దేశించినవి. వీటిని మూల్యాంకనంలో వినియోగించరాదు.



తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

# ఈ పాఠ్యపుస్తకం ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు

**I. వినడం - మాట్లాడటం**

- పద్యాలు, గేయాలు, సంభాషణలు మొదలగు వాటిని విని అర్థం చేసుకోవాలి. వాటి సారాంశాలను సొంత మాటల్లో చెప్పగలగాలి.
- ఆయా అంశాలకు సంబంధించిన కారణాలు వివరించగలగాలి.
- ఇవ్వబడిన అంశాలను సమర్థిస్తూ, విభేదిస్తూ మాట్లాడగలగాలి.
- తన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పగలగాలి.

**II. చదవడం, అవగాహనచేసుకోవడం**

- పద్యాలను, గేయాలను ధారాళంగా భావయుక్తంగా, రాగయుక్తంగా చదవగలగాలి. వాటి సారాంశాలను లేదా భావాలను సొంతమాటల్లో రాయగలగాలి.
- అపరిచిత అంశాలను చదివి అర్థం చేసుకొని అవగాహనతో జవాబులు రాయగలగాలి.
- పాఠ్యాంశాల ఆధారంగా ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన రీతిలో స్పష్టమైన జవాబులు రాయగలగాలి.
- నిర్దేశించిన అంశానికి శీర్షికను నిర్ణయించగలగాలి. ఆయా అంశాలను క్రమంలో ఉంచగలగాలి. భేదాలను గుర్తించి రాయగలగాలి.

**III. స్వీయ రచన**

- పాఠ్యాంశంలోని సంఘటనలను, ఆయా అంశాలను, ఆయా పాత్రలను, స్థలాలను, విషయాలను గురించి ఆలోచించి సొంతమాటల్లో రాయగలగాలి.
- ముగింపు లేని విషయాలకు లేదా అంశాలకు, కథలకు, గేయాలకు ముగింపు ఊహించి రాయగలగాలి.
- ఆయా సంఘటనల్లో తానుంటే ఏం చేసేవాడో అభిప్రాయాన్ని స్పష్టంగా సొంత మాటల్లో రాయగలగాలి.
- ఇవ్వబడిన అంశాలను సమర్థిస్తూ, విభేదిస్తూ, పరిష్కారాలను తన స్థాయిలో సూచించగలుగుతూ సొంతమాటల్లో రాయగలగాలి.

**IV. పదజాలం**

- పదాలను సందర్భానుసారంగా సరైన రీతిలో సొంతవాక్యాల్లో వినియోగించగలగాలి.
- అర్థాలను, పర్యాయపదాలను గ్రహించి నిత్యజీవితంలో వినియోగించగలగాలి.
- సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించగలగడం వినియోగించగలగాలి.
- భాషా క్రీడలు, పదపట్టికలు మొదలగు వాటి ద్వారా పదాలను రాయగలగలగాలి.

**V. సృజనాత్మక వ్యక్తీకరణ**

- తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలు అంటే కథలు, కవితలు, గేయాలు, నినాదాలు, సూక్తులు, లేఖలు మొదలగు వాటిని రాయగలగాలి.
- ఆహ్వాన పత్రాలు, పోస్టర్లు మొదలగు వాటిని తయారు చేయగలగాలి.
- చిత్రాలను గీయటం, చిత్రాలకు వర్ణనలు రాయటం మొదలగునవి చేయగలగాలి.

**VI. ప్రశంస**

- కవులు/రచయితల రచనా విధానాన్ని, వారి భావాలను ప్రశంసించగలగాలి.
- స్ఫూర్తినిచ్చే ఏ అంశాన్నైనా లింగ, మత, వర్గ భేదరహితంగా ప్రశంసించగలగాలి.
- వివిధ సంస్కృతీ సంప్రదాయాలను ప్రశంసించగలగాలి.

**VII. భాషను గురించి తెలుసుకుందాం**


- భాషాభాగాలను గుర్తించగల్గటం, విభక్తులను గుర్తించి భాషలో వాటి ప్రాముఖ్యాన్ని తెలుసుకోగలగటం.
- వాక్యభేదాల్ని గుర్తించడం, వాక్య విభాగాలను తెలుసుకొని గుర్తించగలగడం.
- సంధి, సమాసాలను గురించి అవగాహన చేసుకోవటం, వాటిని గుర్తించడం.
- భాషా సౌందర్యాన్ని సమకూర్చే అలంకారాలను తెలుసుకొని గుర్తించడం.

యూనిట్-I

# 1. దేశమంటే

- గురజాడ వేంకట అప్పారావు

## ఆలోచించండి - మాట్లాడండి



ప్రశ్నలు:

1. చిత్రంలో పిల్లలు ఏం చేస్తున్నారు?
2. ఇది ఏ సందర్భం అయి ఉంటుంది?
3. మీకు తెలిసిన దేశభక్తి గేయాలు/పాటలు పాడండి.


**ఉద్దేశం:** మన భారతదేశం అతిప్రాచీనమైనది. గొప్ప నాగరికతతో పరిఢవిల్లిన దేశం. ఆదర్శవంతమైన సంస్కృతీ సంప్రదాయాలతో విలసిల్లినది. ఈ దేశస్థులమైన మనమంతా ఐకమత్యంగా అన్నదమ్ములవలె ఉండాలనీ ఈర్ష్య, అసూయలను వదలిపెట్టాలనీ, కష్టపడి పనిచేసి దేశాభివృద్ధికి పాటుపడాలని తెలుపుటయే ఈ పాఠం ఉద్దేశం.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రం గురించి మాట్లాడండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివర ఉన్న 'పదాలు - అర్థాలు' పట్టిక చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.



తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ



దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా;
వొట్టి మాటలు కట్టిపెట్టోయి
గట్టిమేల్ తలపెట్టవోయి! 1.

పాడిపంటలు పొంగిపొర్లే
దారిలో నువు పాటుపడవోయి;
తిండి కలిగితె కండ కలదోయి
కండ కలవాడేను మనిషోయి! 2.

ఈసు నస్పర్ధను విద్యలందే
వైరములు వాణిజ్యమందే;
వ్యర్థ కలహం పెంచబోకోయి
కత్తివైరం కాల్చవోయి 3.

దేశాభిమానం నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయి
పూని యేదైనాను ఒకమేల్
కూర్చి జనులకు చూపవోయి 4.

పరుల కలిమికి పొర్లి యేడ్చే
పాపి కెక్కడ సుఖం కద్దోయి?
ఒకరి మేల్ తన మేలనెంచే
నేర్పరికి మేల్ కొల్లలోయి 5.

స్వంత లాభం కొంత మానుకు
పొరుగు వారికి తోడుపడవోయి
దేశమంటే మట్టి కాదోయి
దేశమంటే మనుషులోయి 6.

చెట్టపట్టాల్ పట్టుకొని
దేశస్థులంతా నడవవలెనోయి,
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలెనోయి 7.

ఆకులందున అణగి మణగి
కవిత కోకిల పలకవలెనోయి
పలుకులను విని దేశమందభి
మానములు మొలకెత్తవలెనోయి 8.

**కవిపరిచయం:**



1. కవిపేరు : గురజాడ వేంకట అప్పారావు.
2. జననం-మరణం : 1862 - 1915
3. జన్మస్థలం : విశాఖజిల్లా ఎలమంచిలి తాలూకా రాయవరం గ్రామం. వీరి కుటుంబం తాతల కాలంలో కృష్ణాజిల్లా 'గురజాడ' గ్రామం నుండి విశాఖ మండలానికి తరలి వచ్చింది.
4. రచనలు : కన్యాశుల్కం (నాటకం), ముత్యాలసరాలు, పూర్ణమ్మ, సుభద్ర, బిల్హణీయం (అసంపూర్ణ నాటకం), దిద్దుబాటు (కథానిక), మీ పేరేమిటి? (కథానిక), కొండుభట్టీయం (అసంపూర్ణ నాటకం), సారంగధర (ఆంగ్లకవిత), సత్యవతీ శతకం.

**భావం:**

1. దేశాన్ని ప్రేమించాలి. మంచిని పెంచాలి. వ్యర్థమైన మాటలు మాట్లాడకుండా సమాజానికి మేలు చేయాలి.
2. దేశంలో పాడిపంటలు విలసిల్లే విధంగా మనం పాటుపడాలి. తిండి ఉంటే శరీరానికి కండ కలుగుతుంది. కండగలిగినవాడే మనిషి.
3. చదువు నేర్చుకొనేటప్పుడే పోటీతత్త్వం ఉండాలి. వ్యాపారంలోనే వైరం ఉండాలి. వ్యర్థంగా కలహాన్ని పెంచుకోవద్దు. విరోధాన్ని పెంచుకోవద్దు.
4. నాకు ఎంతో దేశాభిమానం ఉందని వట్టి గొప్పలు చెప్పుకోకూడదు. ప్రయత్నించి ప్రజలకు ఏదో ఒక మంచి పని చేసి చూపించాలి.
5. ఇతరుల సంపదలను చూసి ఏడ్చే పాపాత్ములకు ఎక్కడా సుఖం ఉండదు. ఇతరుల మేలును తన మేలుగా భావించే వారికి మేలు కలుగుతుంది.
6. సొంతలాభాన్ని కొంత మానుకొని పొరుగువారికి తోడ్పడాలి. దేశమంటే మట్టి కాదు; మనుషులు.
7. దేశంలోని వారంతా చేయి చేయి కలిపి నడవాలి. అన్ని జాతులవాళ్ళూ, మతాలవాళ్ళూ అందరూ అన్నదమ్ముల్లాగ మెలగాలి.
8. ఆకులచాటున దాగి కవిత్వమనే కోయిల పలకాలి. ఆ పలుకులను విని దేశప్రజలలో అభిమానాలు మొలకెత్తాలి.

## ఇవి చేయండి

### I. వినడం-మాట్లాడడం



1. గేయం దేన్ని గురించి చెప్తోంది?
2. ఈ గేయాన్ని రాగయుక్తంగా పాడండి.
3. దేశస్థులంతా ఎలా ఉండాలనుకొంటున్నారు?

### II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. కింది భావం వచ్చే వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నాయో చూసి రాయండి.

అ) చదువుకోవడంలో పోటీపడాలి.

ఆ) పనికిరాని వివాదాలు పెంచుకోవద్దు.

ఇ) ప్రజలకు ఒక మేలు చేసి చూపించాలి.

ఈ) చేయి చేయి కలిపి నడవాలి.



2. కింద వాక్యాలు తారుమారయ్యాయి. వాటిని సరిచేసి రాయండి.

దేశమంటే మనుషులోయి

పొరుగువారికి తోడుపడవోయి

సొంతలాభం కొంత మానుకు

దేశమంటే మట్టికాదోయి

3. కింది గేయ పాదాలకు మీ సొంతమాటల్లో భావం రాయండి.

అ) వైరములు వాణిజ్యమందే

ఆ) వొట్టి గొప్పలు చెప్పుకోకోయి

ఇ) సొంత లాభము కొంత మానుకు

ఈ) కవిత కోకిల పలకవలెనోయి.

4. **పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

అ) ఈ పాఠానికి తగిన శీర్షికను పెట్టండి.

ఆ) జాతులు, మతాలు ఎలా మెలగాలి?

ఇ) దేశమంటే ఏమిటని కవి చెప్పారు?

ఈ) కవిత కోకిల పలుకుల నుండి కవి ఏం ఆశిస్తున్నాడు?

ఉ) సుఖం ఉండనిది ఎవరికి?

## III. స్వీయరచన



1. **కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.**

అ) దేశంపట్ల మనం ఎలా మెలగాలి?

ఆ) మీరు పాటుపడాల్సిన దారి ఎలా ఉండాలని అనుకుంటున్నారో రాయండి?

ఇ) విద్యలో వ్యాపారంలో ఎలా ఉండాలని అనుకుంటున్నారు?

2. **కింద ప్రశ్నలకు పదేసి వాక్యాలలో జవాబులు రాయండి.**

అ) ఈ గేయభావాన్ని సొంతమాటలలో రాయండి.

ఆ) దేశస్థులంతా ఎందుకు కలసిమెలసి ఉండాలి?

ఇ) ఈ గేయకర్తను గురించి, ఈ గేయాన్ని గురించి మీ అభిప్రాయం రాయండి.

## IV. పదజాలం



1. **కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అదే అర్థం వచ్చే పదాలను బ్రాకెట్లలో రాయండి.**

అ) పరుల కలిమికి పొర్లియేడ్చే

1. బలం 2. రణం 3. సంపద ( )

ఆ) దేశమనియెడి దొడ్డ వృక్షం

1. చిన్న 2. గొప్ప 3. చెడ్డ ( )


ఇ) పూను స్పర్ధలు విద్యలందె

1. పోటీ 2. పగ 3. యుద్ధం ( )

ఈ) దేశాభిమానం నాకు కద్దని


1. కలదని 2. లేదని 3. కాదని ( )


**2.** **కింది గళ్ళల్లో పాఠంలోని ఒక వాక్యం దాగిఉంది. దాన్ని కనుగొనండి.**



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| క | రా | ట | ల | హ | స | డు | లోయ్ |
| రా | డు | వ | య | శ | ఋ | షు | దే |
| ఓం | తా | ధు | ఆ | ప | ను | శ్రీ | ము |
| వ | ళ | పా | ట | మ | ము | ట | వా |
| వ | రం | భే | టే | శ | ర్మ | జా | ల |
| పా | ము | మం | ర | ధి | ర | ళ | ట |
| దా | శ | ధ | షు | కం | వే | జా | టు |
| దే | శ | దా | పో | చే | టు | కా | ర |

**3.** **కింది వృత్తంలో పాఠానికి సంబంధించిన సూక్తి వుంది. దాన్ని గుర్తించి రాయండి.**



జవాబు: | | | | | | | | | | | |


**4.** **కిందివాటికి సమాధానాలు ఎదురుగా ఉన్న గళ్ళలో రాయండి. రంగుగళ్ళల్లో ఉన్న అక్షరాలు చదివితే ఈ పాఠ రచయిత పేరు వస్తుంది.**

అ) మనకు చదువు చెప్పేవారు బ్రహ్మతో సమానులు. ☐ ☐ ☐

ఆ) సూర్యునికి మరో పేరు. ☐ ☐

ఇ) చిలుకలు ఎక్కువగా తినే కాయ. ☐ ☐

ఈ) 'అటవి' కి ప్రకృతి. ☐ ☐ ☐



ఉ) ఈమెకు మించిన దైవం లేదు.

ఊ) అమ్మ వండి పెట్టే పిండివంట.

ఋ) 'వస్తుంది'కి వ్యతిరేకపదం.

ౠ) 'గోవు' అంటే......

5. కింది గీతగీసిన పదాలకు అర్థాలు రాసి సొంతవాక్యాలలో ఉపయోగించండి.

అ) పొరుగువారికి <u>తోడుపడవోయి</u> = ____________________

ఆ) గట్టిమేల్ <u>తలపెట్టవోయి</u> = ____________________

ఇ) వొట్టిమాటలు <u>కట్టిపెట్టోయి</u> = ____________________

## V. సృజనాత్మకత



కింది వాటిలో ఒక దానికి సమాధానం రాయండి.

అ) గురజాడగారు ఒకసారి ఒక పాఠశాలకు వెళ్ళారు. అక్కడి పిల్లలు వీరిని చూడగానే ఆనందంతో గంతులు వేశారు. గురజాడగారు "దేశమంటే"... పాడి వినిపించారు. ఆ తర్వాత ఆ పిల్లలతో ముచ్చటించారు. పిల్లలతో గురజాడగారు ఏం మాట్లాడి ఉంటారో, ఊహించి సంభాషణ రూపంలో రాయండి.

ఆ) ఈ గేయం ఆధారంగా మీ గ్రామాన్ని గురించి గేయం రాయండి.

## VI. ప్రశంస



కిందివాటిలో ఒక దానికి సమాధానం రాయండి.

అ) చదువులో పోటీపడాలి కదా! మీరు ఏ విద్యార్థితో పోటీపడి చదువుతున్నారు?

ఆ) మీరు దేశంకోసం ఏయే మంచి పనులు చేస్తారు?

## VII. భాషాంశాలు




1. కింది వాక్యాలను జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| అ) దయచేసి చేయండి. | (   ) | 1. | ప్రశ్నార్థక వాక్యం |
| ఆ) జేబున్నిసా చేయగలదు. | (   ) | 2. | విధ్యర్థక వాక్యం |
| ఇ) వారు రారేమో! | (   ) | 3. | నిషేధార్థక వాక్యం |
| ఈ) స్నానం చేయాలి. | (   ) | 4. | ఆశ్చర్యార్థక వాక్యం |
| ఉ) ఊరంతా తిరిగారా! | (   ) | 5. | సామర్థ్యార్థక వాక్యం |

| | | | | |
|---|---|---|---|---|
| ఊ) | గౌరీ! ఏం చేస్తున్నావ్? | (   ) | 6. | సందేహార్థక వాక్యం |
| ఋ) | చెడ్డ పనులు చేయొద్దు. | (   ) | 7. | ప్రార్థనార్థక వాక్యం |
| ౠ) | నిండు నూరేళ్ళు జీవించు. | (   ) | 8. | ఆశీర్వాదార్థక వాక్యం |

## 2. కింది పదాలను విడదీయండి. సంధి పేరు తెల్పండి.



అ) నీవెక్కడ ________ + ________ = ____________

ఆ) మనకైతే ________ + ________ = ____________

ఇ) ఏమైనా ________ + ________ = ____________

ఈ) మతమన్నది ________ + ________ = ____________

ఉ) గతమైతే ________ + ________ = ____________

ఊ) చింతాకు ________ + ________ = ____________

ఋ) నీదేమిటి ________ + ________ = ____________

ౠ) విద్యార్థులు ________ + ________ = ____________

ఎ) రాకుండా ________ + ________ = ____________

ఏ) కవీంద్రుడు ________ + ________ = ____________



## ప్రాజెక్టు పని

**మీకు తెలిసిన ఇతర భాషల్లోని దేశభక్తి గేయాలను, వాటి రచయితల పేర్లను సేకరించి పట్టిక రూపంలో రాయండి.**



## నేనివి చేయగలనా..?



| | | |
|---|---|---|
| 1. | ఈ గేయాన్ని రాగయుక్తంగా పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయంలోని భావానికి తగిన పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | గేయం సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | గేయంలోని పదాలను సొంతమాటల్లో ఉపయోగించగలను. | ఔను / కాదు |
| 5. | గేయాన్ని సంభాషణా రూపంలో రాయగలను. | ఔను / కాదు |
| 6. | గేయాన్ని అభినయిస్తూ పాడగలను. | ఔను / కాదు |

**"కుటుంబంకోసం త్యాగంచేసేవాడు ఉన్నతుడైతే దేశం కోసం త్యాగంచేసేవాడు మహాత్ముడవుతాడు"**

యూనిట్-I

# 2. లకుముకి పిట్ట

## చదవండి - ఆలోచించండి - మాట్లాడండి

నీళ్ళలో పడిన చీమను చూసి, ఒక పావురం ఎండిన ఆకును నీటిలో వేస్తుంది. చీమ దాని సహాయంతో ఒడ్డుకు చేరుకుంటుంది. చీమ పావురానికి కృతజ్ఞత చెప్పాలనుకుంటుంది. అంతలోనే పావురాన్ని చంపటానికి వేటగాడు బాణం గురిపెట్టి ఉంటాడు. అప్పుడు చీమ ఆలస్యం చేయకుండా వేటగాడిని చేరి, బాణం వేయుటకుముందే వేటగాడిని కుడుతుంది. బాణం గురితప్పుతుంది. పావురం తప్పించుకొని ఎగిరిపోతుంది. నాటినుండి చీమ పావురం కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ మంచిస్నేహితులుగా జీవిస్తాయి.

**ప్రశ్నలు:**

1. ఈ కథలో ఏయే పాత్రలున్నాయి? ఆ పాత్రల సహజ స్వభావం ఏమిటి?
2. నీళ్ళల్లో పడిన చీమను పావురం ఏ దృష్టితో కాపాడింది?
3. ఈ కథద్వారా దేని విలువ తెలిసింది. ఇలాంటి ఒక కథ చెప్పండి.

**ఉద్దేశం:** తన చుట్టూ ఉండే వారితో స్నేహంగా కలిసిమెలిసి ఉండాలి. వారి కష్టసుఖాలలో సహకరించటం వల్ల తృప్తి, సంఘజీవనంలో సార్థకత కలుగుతాయి. ఈ విషయాలను తెలపటమే ఈ పాఠం ఉద్దేశం.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రంలోని పక్షులు ఏం మాట్లాడుకుంటున్నాయో ఊహించి చెప్పండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
4. తెలియని పదాల అర్థాలను పుస్తకం చివరన ఉన్న 'పదాలు - అర్థాలు' పట్టిక చూసి తెలుసుకోండి.


"బు... ర్.....ర్.....ర్..." ఒక్కసారిగా శబ్దం చేస్తూ పక్కనొచ్చి వాలింది లకుముకిపిట్ట.

అసలే బాగా అలిసిపోయి ఉందేమో, అందులోనూ నిరాహారంగా వుంది కాబోలు, దీనంగా, పరధ్యానంగా ఉన్న పాలపిట్ట ఆ శబ్దానికి ఉలిక్కిపడింది. మఱ్ఱికొమ్మ మీది నుంచి కింద పడబోతూ అతి ప్రయత్నం మీద నిలదొక్కుకుంది.

"ఛ!.... నీకసలు బుద్ధుందా?.... నువ్వసలు పక్షివేనా?" అంత నిస్త్రాణంలోనూ అంతెత్తుకెగిరింది పాలపిట్ట.

"అరె, ఏమైంది పాలన్నా! గట్లకోపం జేస్తవు?" అంటూ తేరిపారజూసి, "ఎప్పట్లాగ ఉషారుగున్నవు అనుకున్న. పానం బాలేదా?" అంది లకుముకిపిట్ట. పాలపిట్ట పరిస్థితి జూసేటప్పటికి లకుముకిపిట్టకు ఉత్సాహం స్థానే జాలి కలిగింది.

'అరరే, పాపం బాధపడ్తట్టున్నాడు, అనవసరంగా తిట్టానే!" నొచ్చుకుంది పాలపిట్ట.



"ఒరే లకుముకీ! నిన్ను తిట్టాలని లేదురా! నీ మితిమీరిన ఉత్సాహంతో నేను పడిపోయేటోన్ని కదా! అందుకోసమని..." అనునయించింది.

"పోన్లేన్నా! నువ్వుగాపోతే నీ పిల్లలు తిడ్తరా?" అన్నది లకుముకిపిట్ట. "అది సరే! ఏందంత నీర్సంగున్నావ్?" మరోసారి అడిగింది లకుముకిపిట్ట.

"ఏం జెయ్యనురా, రెండ్రోజులుగా గింజ దొరకలేదు, ఈ ఎండలకూ, గాలులకూ చిన్న చిన్న పురుగులు కూడా మాడి, బూడిదై ఎక్కడ గొట్టుకపోతున్నాయో మరి? మీ వొదినేమో నిన్న మొన్న కన్ను దెరిసిన సన్న పిల్లల్ని వొదులుకోలేక పోతున్నది. అటు పిల్లలూ ఇటు నేనూ ఈ ఎండాకాలంల బుగ్గికాక తప్పేట్టు లేదురా!" నిరాశ, నిర్వేదం ప్రతి మాటలో ప్రతిధ్వనించాయి పాలపిట్ట మాటల్లో.

"అన్నా! సుకాల్లో నేను గుర్తుకు రాకపోతేపోయె. కష్టకాలంలో నన్న మతికి (జ్ఞాపకం) జేసుకోవద్దా? మా జూరాలకొస్తే నీ రోగాలన్నీ మాయమయితై. చల్లటి నీళ్ళు, కడుపు బగిలిపొయ్యేటంత శాప మాంసం ...దా! బేగి (త్వరగా) మనం జూరాల ఎల్దం!" ఆత్మీయతను రంగరించిన ఆహ్వాన గీతాన్నాలపించింది లకుముకి పిట్ట.

"అట్ల గూడా ఒక మాటు అనిపించిందిరా! 'చెడి, చెల్లెలింటికి పోవొద్ద'న్నారు గాని, తమ్మునింటికి పోవద్దనలేదు గదా! నీ దెగ్గరికొద్దామనే అనుకున్నా! కాని, ఎక్కడి మూలమల్ల? ఎక్కడి జూరాల? ఎంత దూరంగ ఉన్నది! ఈ రెక్కల్లో అంత బలం లేదురా! మార్గమద్దెంలో పడిపోతే కుక్కసావే. ఇక్కడ జస్తే శవాన్నైనా జూస్తరు." బాధతో పలికింది పాలపిట్ట.

"అదేందన్నా గట్ల మాట్లాడ్తవ్" కలవరపడింది లకుముకి పిట్ట. "కష్టాలు మనకు గాక మానులకొస్తయా? గిసువంటప్పుడే ధైర్నంగ ఉండాలె. నీ బలమేపాటిదో నీకు దెల్వదుగాని, నాకు దెల్వదా? జూరాలేం కర్మ? గద్వాల దాంక పోయిరాలేదా? అని ఉత్సాహాన్ని రగుల్కొలిపే ప్రయత్నం చేసింది లకుముకి పిట్ట.

"ఆ....! ఆరోజులు పోయినయ్‌రా! ఇప్పుడంత బలం లేదురా! వయసులున్నప్పుడెన్నో జేసినం! గిప్పుడు గట్ల చాతనవుతుందా? మరొగపక్క కదలనీయకుండా చిట్ట-పట్ట ఈ ఎండలు!"


"పో, పో, అన్నా! ఏం మాట్లాడ్తున్నవ్. మూడ్రోజుల కింద పులుగుల్ని దిన్నీకె చెదుగు (పాము) వొస్తె, దెబ్బకు దాన్ని తుకడలు - తుకడలు జేసినవంట గద! ఆంజనేయుని వోలె నీ బలం నీకు దెల్వదిగాని, పద-పద, నేను వొదినమ్మకు జెప్పేసే వొచ్చిన. ఆలిసం జేస్తే పొద్దైతది. లేవు! పోదాం!" తొందర పెట్టింది లకుముకి.

ఆశ్చర్యంగా, ఒకింత అనుమానంగా చూసింది పాలపిట్ట.

"అవునన్నా! నేనింటికి వొయినంకనే నీ వద్దకొచ్చిన" నమ్మబలికింది లకుముకి.

ఒక్క క్షణం తెగింపు గల్గినా, మరుక్షణం తన పరిస్థితి తనకే జాలి గొలిపింది పాలపిట్టకి. 'తనమీద తనకే జాలిగల్గిన వాణ్ణి ఈ లోకంలో ఏ శక్తీ కాపాడలేదన్నాడో మహానుభావుడు. నిజమే మరి!

"ఏందన్నా! ఇంకా శాతగానోని వోలె గట్లజూస్తవు? లేవు-లేవు! ఏడుసుకుంట ఏడేండ్లు బతికేకన్నా, మురుసుకుంట మూడొద్దులు (3 రోజులు) బతుకుమన్నరు. గీమాత్రం ధైర్నం లేకపోతే యెట్ల? నడువ్! నీకు ఆయాసమైతే ఆడాడ గూకునుకుంట (కూర్చుంటూ) పోదం!"



చెప్పడం తేలిక. చేయడం కష్టం. ప్రేరేపించడం సామర్థ్యంతో ముడిపడిన శ్రమ. ఆ ప్రయత్నాన్నే సమర్థవంతంగా నెరవేరుస్తోంది లకుముకిపిట్ట.



తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

"తిన్నంత దిని, జెరసేపు ఆరాం జేసి, పొద్దు గూకేటల్లకు వొదినమ్మకు గూడ ఇంత దీసుకురావచ్చు. లే..లే! పోదాం!" మళ్ళీ ప్రేరేపించింది.

లకుముకి పిట్ట ప్రయత్నం ఫలించింది.

పాలపిట్ట గుండెనిండా ఊపిరి పీల్చుకుంది.

ఆకాశానికేసి చూసింది.

ఒక్కసారి రెక్కలు విదిల్చింది.

ఖగేంద్రుడ్ని మనసులో స్మరించింది.

"పద! పోదాం!" సంధించిన బాణంలా గాలిని చీల్చుకుంటూ 'రివ్వు'మంటూ ఆకాశానికెగిరింది.

రెట్టించిన ఉత్సాహంతో 'రివ్వు రివ్వు' మంది లకుముకి పిట్ట.

"ఒరే లకుముకీ! నీ మాటలతోనో, పౌరుషంతోనో, తెగింపుతోనో, పెళ్ళాం పిల్లాల్ని కాపాడుకోవాలనో...ఇంతదూరం వొచ్చిన. ఇగ నావల్ల గాదురా!" రొప్పుతూ మద్దిచెట్టు కొమ్మమీద కూలబడ్డట్టు వాలిపోయింది పాలపిట్ట.

"అన్నా! ఇంకెంత దూరమన్నా! అదిగో! అదే జూరాల! అగో! ఆవలి పక్కజూడు, సముద్రమోలె నీళ్ళు. ఇంకొక్కటే ఫర్లాంగు. జెర్రదమ్ము దీసుకొని మళ్ళెగురు" తన ప్రయత్నం చివరికంటా చేరకపోవడాన్ని అంగీకరించలేదు లకుముకిపిట్ట మనసు.

"నా వల్లగాదురా!.." వగరుస్తూ, మరింతగా ఒదిగిపోతూ, వాలిపోతున్న కళ్ళతో సోలిపోతూ.." అన్నది పాలపిట్ట.

"అన్నా!" పాలపిట్ట పరిస్థితికి కంగారుపడిపోయింది లకుముకిపిట్ట. అంతలోనే ఏదో ఆలోచన తళుక్కున మెరిసింది.

"నువ్విక్కడ్నే ఉండు. ఒక్క నిద్ర దియ్యి. నేనిప్పుడే వొస్త" జవాబు కోసం ఎదురు చూడకుండా క్షణాల్లో మాయమైంది.

అడిగే ఓపికగూడా లేక మెదలకుండా ఉండిపోయింది పాలపిట్ట.

పది నిముషాలు గడిచినట్టుంది. లకుముకి రెక్కల చప్పుడుకి కళ్ళు తెరిచింది పాలపిట్ట.

నోట్లో చేపపిల్లను పట్టుకొచ్చింది లకుముకి. దాని సైగనందుకుని, పసిపిల్లలా నోరు తెరిచిన పాలపిట్ట. గబుక్కున చేపపిల్లను దాని గొంతులోకి జారవిడిచింది.

ఒక్క గుటకలో గొంతులోకెళ్ళి పోయిందేమో చేపపిల్ల, క్షణంపాటు ఉక్కిరిబిక్కిరైంది పాలపిట్ట.

"ఒరే! నువ్వు దేవుడివిరా!" అన్నది పాలపిట్ట. కృతజ్ఞత గొంతులో నుండి మాటల్లోగాక, గుండెలో నుండి కన్నీరై ఉబికింది.

"ఒక్క పదినిముషాలు ఆరాం జెయ్యి, మస్తు బలమొస్తది" ఆనందం, తృప్తీ కలగలిసిన గొంతుతో అన్నది లకుముకి పిట్ట.

"దేశంలోని నీళ్ళన్నీ ఇక్కడ్నే వున్నాయేందిరా?" కనుచూపు మేర నేలంతా లేత నీలం రంగులో పరుచుకున్న స్వచ్ఛమైన కృష్ణా జలాలని ఆశ్చర్యంగా చూస్తూ అన్నది పాలపిట్ట.

"వానకాలం జూళ్ళేదింక నీవు. ఎక్కడ జూసినా నీళ్ళే గనిపిస్తయి. గేట్లన్ని తెరుస్తారు. నీళ్ళు దుమ్మువోలే లేసి, ఆకాశంతోని సయ్యాటలాడుతుంటాయి. ఇక శేపలైతే లెక్కేలేదు. 'అందుకో - అందుకో' మంటూ మీదిమీది (పై పై) కెగురుతుంటాయి...' ఉత్సాహంగా చెప్పుకుపోతుంది లకుముకి.

"ఒరే లకుముకీ! పిల్లలు కొంచెం పెద్దోళ్ళు కాంగానే అందరం ఈడికే వొచ్చేస్తంరా! అది సరే గాని, అంతెత్తున లేస్తున్న తెప్పలు (అలలు), ఈ హోరుగాలికి శేపలెట్లారా పట్టుకోటం?" సందేహంగా అడిగింది. పాలపిట్ట.

గిర్రున తిరుగుతూ కిచకిచా నవ్వింది లకుముకి పిట్ట.

"ఈడ గాదన్నా మనం శేపలు పట్టేది. అవతలి పక్క" తుర్..ర్ మని బ్యారేజి గేటు కింద నుండి దూరి కిందనున్న బారికేడ్ పైకి చేరింది. అనుసరించింది పాలపిట్ట.

బారికేడ్‌కు కింద ఇరవై గజాల దూరంలో నీళ్ళున్నాయి. గేట్లన్నీ మూసేయబడి వుండడంతో గేట్లుపక్క సందుల్లోంచి 'జల' లాగా వస్తున్న నీళ్ళు లోతైన ఆ ప్రదేశమంతా నిండిపోయి, కృష్ణవేణి జీవప్రవంతిలో లీనమైపోతున్నాయి.

"అదో! ఆ నీళ్ళువైపు బాగా మనసు పెట్టిసూడు! అప్పుడప్పుడు శాపలు గబుక్కున నీళ్ళమీదికొచ్చి, లోనకి పోతుంటయ్! బాగా జూస్తే లోపల నుంచి మీదికి ఎంత యేగంగా, ఎంత సేపట్లో వచ్చేస్తయో తెలుస్తది. గది కనిపెట్టి, సరిగ్గ అవి మీదకొచ్చే సమయానికి మనమెళ్ళి లటక్కున పట్టుకోవాలి. గంతే!" క్లాసులో టీచర్ పాఠంలా వివరంగా చెప్పింది లకుముకి.

ఆశ్చర్యంగా, ఉత్సాహంగా చూస్తున్న పాలపిట్టకు ఎలా పట్టుకోవాలో చేసి కూడా చూపెట్టింది.

ఆనందంతో గంతులేస్తున్న మనసును అదుపులో పెట్టుకోలేక నీళ్ళలోకి ఉరికింది పాలపిట్ట. చేప దొరకలేదు. కళ్ళలోకి, ముక్కులోకి సర్రున నీళ్ళు దూసుకుపోవడంతో ఉక్కిరిబిక్కిరై, ఒడ్డుకు చేరి వగర్చసాగింది.

కాని, సుశిక్షితుని చేతిలో ఆరితేరిన సైనికునిలా అనతి కాలంలోనే చేపల్ని పట్టే ఒడుపు పట్టేసింది. అంతే, పాలపిట్టను పట్టతరం గాలేదు లకుముకికి.

చీకటిలో నుండి వచ్చినవాడు విపరీతమైన కాంతిని తట్టుకోలేనట్టు రెండ్రోజులుగా ఆకలితో కొట్టుమిట్టాడిన పాలపిట్ట

ఆహారం దొరికిన కొద్దీ రెచ్చిపోయి మరీ నీళ్ళలో మునిగి తేలిందేమో... అరగంట గడవకుండానే హఠాత్తుగా ఒడ్డున పడిపోయింది రెక్కలు తెగినట్టు.

గాభరాగా చేరుకుందక్కడికి లకుముకి పిట్ట.

ఏమైందన్నా"

పాలపిట్ట మాట్లాడలేదు. కళ్లయినా తెరవలేదు. జీర్ణశక్తి అడుగంటి పోతున్న పేగుల్లో ఆహారమెక్కువైందో? ఎండలో కుతకుతలాడిన శరీరం ఆ చల్లని నీటిలో మునకలేయటం వికటించిందో?

అలవాటు లేని పని అధికంగా చేయడం చేటయ్యిందో?

దు:ఖంలో మునిగి తేలిన మనస్సు ఒక్కసారి సంతోష తరంగితమైతే ఆ ఉద్వేగాన్ని తట్టుకోవడం సన్నని రక్తనాళాలకు శక్తికి మించిన పనైందో?

పాలపిట్ట మాత్రం పడిపోయింది.

"అన్నా!... అన్నా...!" జీరవోయిన గొంతుతో విలవిల్లాడింది లకుముకి.

తన ముక్కుతో పాలపిట్ట నోరు తెరిచి, అటూ ఇటూ కదిలించింది. కనురెప్పల్ని సున్నితంగా ఎత్తే ప్రయత్నం చేసింది. రెక్కలు నీళ్ళలో ముంచి మీద చిలకరించింది.

మెల్లగా కళ్ళు తెరిచింది పాలపిట్ట.

"నువ్వు దేవుడివిరా" అంది.

లకుముకి ఆనందంతో మురిసిపోయింది.

## ఇవి చేయండి

### I. వినడం-మాట్లాడడం



1. ఈపాఠంలో పక్షుల సంభాషణ ద్వారా తిండిగింజలు దొరకక పోవడానికి కారణం ఏమని భావిస్తున్నారు?
2. లకుముకి పిట్ట, పాలపిట్టకి సహాయం చేయడాన్ని బట్టి లకుముకి పిట్ట స్వభావాన్ని చెప్పండి.
3. ఈ కథను సొంతమాటల్లో పొడిగించి, చెప్పండి.
4. స్నేహాన్ని గురించి మీ అభిప్రాయాన్ని చెప్పండి.

## II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. ఈ పాఠంలో కొన్ని ఇతర భాషా పదాలున్నాయి. వాటిని వెతికి ఒక చోట రాయండి.

2. పాఠం చదవండి. కింది పదాలున్న వాక్యాలు గుర్తించి రాయండి.

అ) మాడి – బూడిదై

________________________________________

ఆ) తుకడలు – తుకడలు


________________________________________

ఇ) సయ్యాటలాడుతుంటది

________________________________________

ఈ) విపరీతమైన కాంతిని

________________________________________



3. పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

అ) నిరాశ, నిర్వేదం పాలపిట్ట మాటలో ఎందుకు ప్రతిధ్వనించాయి?

ఆ) ఆరితేరిన సైనికునిగా మారడానికి పాలపిట్టకు అంది వచ్చిన అంశాలేవో? రాయండి.

ఇ) మూలమళ్ళ నుండి జూరాల వరకు సాగిన పక్షుల ప్రయాణాన్ని సొంతమాటల్లో రాయండి.

ఈ) "నువ్వు దేవుడివిరా" అని ఎవరు ఎవరితో అన్నారు? ఎందుకు?

## III. స్వీయరచన



1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ) ఒక పని చేయాలంటే ఎలా శ్రమించాలో సొంతమాటల్లో రాయండి.

ఆ) స్నేహితుల వలన జరిగే మేలు గురించి రాయండి.

ఇ) మంచి స్నేహితులు ఎలా ఉంటారో రాయండి.

ఈ) 'ఆశావాదం – నిరాశావాదం' వీటిని ఉదాహరిస్తూ మీ మాటల్లో రాయండి.

ఉ) జూరాల ప్రాజెక్టును వర్ణిస్తూ రాయండి.

**2. కింది వాటికి పదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ) ఈ పాఠ్య సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

ఆ) ఈ పాఠంలో జూరాల అందాలను గురించి చదివారు కదా! మీరు చూసిన ఏదైనా జలాశయం లేదా నదీ ప్రాంతాన్ని వర్ణించండి.

ఇ) ఈ పాఠం ద్వారా స్నేహంపై మీ అభిప్రాయం రాయండి.

## IV. పదజాలం

**1. కింది వాక్యాల్లో గీతగీసిన పదానికి అర్థం రాసి, దాంతో మరో వాక్యం రాయండి.**



అ) గొప్పవారు చెప్పిన మాటల్ని నిత్యం స్మరిస్తుంటే, మనలో మంచి గుణాలు స్థిరపడుతాయి.

ఆ) నిరంతరం ప్రయత్నం చేస్తుంటే ఏ పనియైన సాధించవచ్చు.

ఇ) పక్షులు చేసే రెక్కల చప్పుడుకు రోజూ నిద్ర లేస్తాను.

ఈ) అలవాటులేని పని అధికంగా చేస్తే తొందరగా అలసిపోతాం.

**2. కింది వాక్యాల్లో సమాన అర్థమున్న పదాలను గీతగీసి గుర్తించండి.**


అ) శబ్దం చేస్తూ, లకుముకిపిట్ట కొమ్మపై వాలితే, ఆ చప్పుడు విని పాలపిట్ట భయపడింది.

ఆ) సులభంగా పని చేసేవాడు. తేలికగా మాటలు చెప్పడు.

ఇ) పువ్వులు ఆకాశంలో పూయవు. కాని, గగనంలో పక్షులు ఎగురుతాయి.

ఈ) నిర్మలమైన కొలనులో స్వచ్ఛమైన జలం దొరుకును.

**3. కింది ప్రకృతి పదాలను వాటి వికృతి పదాలతో జతపరచండి.**



| | | | |
|---|---|---|---|
| అ) ఆశ్చర్యం | ( ) | 1. | ఆకసం |
| ఆ) నిమిషం | ( ) | 2. | అచ్చెరువు |
| ఇ) హృదయం | ( ) | 3. | నిముసం |
| ఈ) ఆకాశం | ( ) | 4. | ఎద |

**4. కింది వాక్యంలో సరైన పదాన్ని ఉపయోగించి ఖాళీలను పూరించండి.**


అ) పాలపిట్ట __________ ఊపిరి పీల్చుకుంది. (గుండెనిండా / మనసునిండా)



తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

ఆ) కొత్త __________ నిండి, ఎక్కువ పని చేశాను. (నిరుత్సాహం / ఉత్సాహం)

______________________________________




ఇ) కొమ్మ మీద కూలబడ్డట్టు __________ పాలపిట్ట. (వాలిపోయింది / తూలిపోయింది)

______________________________________

ఈ) ఇరవై గజాల __________ లో నీళ్ళున్నాయి. (దగ్గర / దూరం)

**5. కింది పదాలలో భిన్నమైన పదాన్ని గీతగీసి గుర్తించండి.**

అ) అటు, ఇటూ, గీటు, ఎటూ



ఆ) గుట్ట, పుట్ట, మెట్ట. పిట్ట

ఇ) మనిషి. పక్షి, బర్రె, ఏనుగు

ఈ) నీరు, చేప, వల, జింక

## V. సృజనాత్మకత



**కింది వాటిలో ఏదైనా ఒకటి రాయండి.**

అ) పాఠంలోని పాత్రలతో సంభాషణను రాయండి.

ఆ) స్నేహం విలువను తెలుపుతూ మీ మిత్రులకు లేఖ రాయండి.

ఇ) పాఠంలోని లకుముకి పిట్ట, పాలపిట్ట స్థానాలలో అడవిలోని జంతువులనుపెట్టి ఒక కథను ఊహించి రాయండి.

## VI. ప్రశంస



**కింది వాటిలో ఏదైనా ఒకటి చేయండి.**

అ) పాఠంలోని పక్షుల స్నేహాన్ని గురించి చర్చించండి. స్నేహంలో గొప్పతనాన్ని మీ మిత్రులకు చెప్పండి.

ఆ) మీకున్న మంచి స్నేహితుల గురించి చర్చించి, వాళ్ళ మంచి గుణాలను మీ తరగతిలో ప్రశంసిస్తూ చెప్పండి.

ఇ) మన ఇరుగు పొరుగు వారితో కలిసిమెలసి జీవించటంవల్ల కలిగే తృప్తి ఆనందాన్ని ఒక చార్టుపై రాసి, తరగతిగదిలో గోడకు అతికించండి.

## VII. భాషాంశాలు



### కింది వాక్యాలను గమనించండి.



అ) (i) విశాల్ పుస్తకాన్ని చదివాడు.

(ii) స్వప్న మ్యూజియాన్ని చూసింది.

ఆ) (i) పుస్తకం విశాల్‌చే చదువబడెను.

(ii) మ్యూజియం స్వప్నచే చూడబడెను.


ఇప్పుడు మీరు గమనించాల్సిన తేడా ఏమిటో చూద్దాం!

"అ" లో ఉన్న వాక్యాలు "కర్త"ను ఆధారంగా చేసుకొని ఉన్నాయి.

'ఆ" లోని వాక్యాలు "కర్మ"ను ఆధారంగా చేసుకొని ఉన్నాయి కదూ!

ఇలా కర్తను ఆధారం చేసుకొని ఉండే వాక్యాలను "కర్తరి వాక్యాలు" అంటారు,

కర్మను ఆధారం చేసుకొని ఉండే వాక్యాలను "కర్మణి వాక్యాలు" అని అంటారు.



- కింది వాక్యాల్లోని కర్తరి, కర్మణి వాక్యాలను గుర్తించి రాయండి.

అ) రమేశ్ పరీక్షలు రాశాడు. ____________

ఆ) ఆయేషా విహారయాత్రకు వెళ్ళింది. ____________

ఇ) పాఠం ఉపాధ్యాయుడిచే చెప్పబడింది. ____________

ఈ) పాటలు మహ్మద్ రఫీచే పాడబడ్డాయి. ____________


ఉ) అబ్దుల్ అల్లరి చేయడు. ____________

ఊ) ప్రార్థన సామ్యూల్‌చే చేయబడెను. ____________

- కింది వాక్యాల్లోని "పురుష" లను గుర్తించి రాయండి.

అ) నేను విహార యాత్రకు వెళ్ళాను. ____________

ఆ) వారు మా ఇంటికి వచ్చారు. ____________



ఇ) నువ్వు ఎక్కడ ఉంటావు? ____________

ఈ) మీరు చదవండి. ____________

ఉ) తను రానని అన్నాడు. ____________

ఊ) భారతదేశం విశాలమైంది. ____________



ఎ) మేము పరుగెత్తగలం. ________________

ఏ) మాది సంపన్న కుటుంబం కాదు. ________________

ఐ) అవి ఎండిపోయాయి. ________________

ఒ) ఆయన ఎప్పుడూ చదువుతూంటాడు. ________________

##  ప్రాజెక్టు పని

**కింది వాటిలో ఏదైనా ఒకటి చేయండి.**

అ) స్నేహాన్ని తెలిపే కథలను, చిత్రాలను సేకరించి, ఒక ఆల్బమ్ తయారు చేయండి.

ఆ) స్నేహాన్ని తెలిపే నినాదాలు, సూక్తులు, గొప్పవారు చెప్పిన నిర్వచనాలు, సేకరించండి. వాటిపై మీ మిత్రులతో చర్చించండి.



## నేనివి చేయగలనా..?



| | | |
|---|---|---|
| 1. | కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. ఇతర భాషాపదాలను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | అర్థం చేసుకొని సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | పాఠంలోని మాండలిక పదాలను, ఇతర పదాలను సొంతమాటల్లో ఉపయోగించగలను. | ఔను / కాదు |
| 5. | పాఠం ఆధారంగా సంభాషణ రాయగలను. | |

*"ఆనందాన్ని, ఆవేదనను*
*సమంగా పంచుకునేవారే మిత్రులు"*

యూనిట్-I

# 3. ఉడుత సాయం

- గోన బుద్ధారెడ్డి

## ఆలోచించండి - మాట్లాడండి



ప్రశ్నలు:

1. చిత్రంలో మీకు ఏమేమి కనిపిస్తున్నాయి?
2. చిత్రంలోనివారు ఏం చేస్తున్నారు?
3. వారు చేసే పనివల్ల ఎవరికి మేలు జరుగుతుంది?
4. మీరు ఎప్పుడు, ఎవరికి, ఎక్కడ, ఏ సందర్భంలో సహాయం చేశారు?

**నేపథ్యం:** లంకలో ఉన్న సీతను తేవడానికై, రావణునితో యుద్ధం చేయడానికి శ్రీరాముడు నిర్ణయించి, సముద్రంపై వారధి నిర్మించమని వానరసైన్యాన్ని ఆదేశించాడు. నలుడు నిర్మాణ కార్యక్రమంలో దిట్ట. అతనికి వానరులు రాళ్ళు, చెట్లూ, గుట్టలూ తెచ్చి ఇస్తున్నారు. ఆ సమయంలో ఉడుత ఎలా సాయం చేయబూనిందో ఈ పాఠంలో చదువుతాం. ద్విపదను పిల్లలకు పరిచయం చేయడం, ప్రాచీనపద్య సాహిత్యముపట్ల అభిరుచి కల్పించడం ఈ పాఠం ఉద్దేశం.

**ప్రస్తుత పాఠం గోనబుద్ధారెడ్డి రాసిన 'రంగనాథ రామాయణం' లోని 'యుద్ధకాండ'లోనిది.**


**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రంలోని వ్యక్తులమధ్య సంభాషణను ఊహించి చెప్పండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. తెలియని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
4. తెలియని పదాల అర్థాలను పుస్తకం చివరన ఉన్న 'పదాలు - అర్థాలు' పట్టిక చూసి తెలుసుకోండి.




తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

నలు చేతిఁ కొసగఁ నా నలుఁ డవి పుచ్చి
తలకొని కట్ట నా తరి యొక్క యుడుత
గొబ్బున సేతువు గొనసాగవలయు
నిబ్బలియులకుఁ దోడేసి గావింతు
ననుచు శ్రీరాముని యడుగుఁ దామరలు
మనమునఁ జేర్చి యమ్మనుజేశు నెదుర
నచ్చపు భక్తితో నట వార్ధి మునిఁగి
వచ్చి తా నిసుకలో వడిఁ బొరలాడి
తడయక చనుదెంచి తన మేని యిసుక
వడిగట్టపై రాల్చి వనధిలో మునిఁగి
తేలి గట్టున కేగి తిరుగంగఁ బొరలి
వాలిన భక్తితో వచ్చి విదుల్చె
నివ్విధంబున నుండ నినకులాధిపుఁడు.
దవ్వులఁ బొడగాంచి తమ్మునిఁ జూచి
పొందుగా లక్ష్మణ పొర్లదే చూడు
ముందఱ నొక తరుమూషకం బెలమి
నామీఁద భక్తి యున్నతగతి బూనిఁ
తా మేను జలముల దడపి గట్టునకు
జని వేగ నిసుకపైఁ జల్లాడి తిరుగఁ
జనుదెంచి కొండల సందున రాల్చి
కరమొప్పుచున్నది కపికులాధీశు



లురుశక్తి దరు గిరు లొగి దెచ్చుచోట
దా నెంత యని మది దలపక ప్రేమ
బూని సహాయమై పొదలుచున్నదియు
కనుగొంటివే యన గమలాప్త వంశ!
కనుగొంటి భవ దంఘ్రికమల యుగ్మమును.
నెవ్వడు మదినిల్పి యొసగు దృణంబు
నవ్వేల్పు గిరిబోలు ననిన గాకున్నె
కావున భక్తియ కారణం బనఘ
ననవుడు ముదమంది నలినాప్తసుతుని
గనుగొని మఱి దాని గనుగొను వేడ్క
బెనగొనుచున్నది ప్రేమ నిచ్చటికి
దెమ్మన్న వేగంబె దెచ్చి సుగ్రీవు
డమ్మహాత్ముని చేతి కందియిచ్చుటయు
బలుదెఱంగుల జాల బ్రస్తుతిజేసి
కలిత దక్షిణకరాగ్రమున దువ్వుటయు
నల యుడుతకు వెన్క నమరెఁ ద్రిరేఖ
చులుకనై చూడ్కుల సుఖకరంబుగను.



**కవిపరిచయం:**

1. కవిపేరు : గోన బుద్ధారెడ్డి
2. కాలం : 13 వ శతాబ్దం
3. రచన : రంగనాథరామాయణం.
   తెలుగు భాషలో తొలి రామాయణం
4. శైలి : పండితపామరజన రంజకం, సరళం.



**భావం:**

సముద్రంపై వానరులు వారధి నిర్మిస్తున్న సమయంలో వానర భల్లూకములు నలుని చేతికి రాళ్ళూ రప్పలూ కొండలూ తెచ్చి ఇస్తూండగా నలుడు వాటిని తీసుకొని సేతువు నిర్మాణం చేస్తున్నాడు. ఆ సమయంలో ఒక ఉడుత "తొందరగా సేతువు నిర్మాణం కొనసాగాలనీ, ఈ వీరులకు చేయూత నిస్తాను" అంటూ శ్రీరాముని పాదపద్మాలను మనసులో నిల్పుకొన్నది. అతని ఎదురుగా నిర్మల భక్తితో సముద్రంలో మునిగి వచ్చి యిసుకలో పడి పొరలాడి వెంటనే కట్టపైకివచ్చి, తన ఒంటి కంటిన యిసుకను రాలుస్తున్నది. మళ్ళీ సముద్రంలోకి వెళ్ళి మునిగి యిసుక నంటించుకొని వారధిపై విదిలిస్తూ ఉన్నది. భక్తితో ఉడుత చేస్తున్న చిన్ని సాయాన్ని శ్రీరాముడు చూసి తమ్ముడు లక్ష్మణుని పిలిచి "నాపై భక్తితో ఉడుత సముద్ర జలాలతో తడిసి యిసుక నంటించుకొని రాళ్ళ మధ్య విదిలిస్తోంది. బలవంతులైన వానరులు కొండలను వృక్షాలను తెచ్చి వేస్తుంటే తానెంత? తన శక్తి యెంత? అని తలచక ప్రేమతో సహాయం చేస్తున్నది. చూశావా?" అన్నాడు. "నీపై భక్తిని మనసున నిల్పి చేసిన పని గడ్డిపోచంతైనా అది కొండతో సమానం కదా! భక్తే ప్రధానం" అన్నాడు లక్ష్మణుడు. శ్రీరాముడు సంతోషించి సుగ్రీవునితో ఉడుతను తెమ్మన్నాడు. సుగ్రీవుడు ఉడుతను తెచ్చి రామునికి ఇచ్చాడు. పలు విధాల ఉడుతను శ్రీరాముడు పొగడి తన కుడిచేత దాని వీపుపై దువ్వాడు. ఉడుతకు వీపుపై మూడు రేఖలు ఆనందకరంగా చూడటానికి అందంగా అమిరాయి.

## ఇవి చేయండి

### I. వినడం-మాట్లాడడం



1. పాఠాన్ని రాగంతో, భావంతో చదవండి.
2. పాఠంలో "ఉడుత సాయం" తెలుసుకున్నారు కదా!
   ఉడుతలు చేసే పనులను చెప్పండి.
3. మీ గ్రామంలో మీరు పాల్గొన్న సహాయ కార్యక్రమాలు లేదా సేవా కార్యక్రమాల గురించి చెప్పండి.

## II. చదవడం, అవగాహన చేసుకోవడం



**1. కింది అర్థంగల పద్యపాదాలు మీ పాఠంలోని పద్యాలలో ఎక్కడ ఉన్నాయో గుర్తించి ఆ పాదాలు రాయండి.**

అ) త్వరగా వారధి నిర్మాణం కావాలి.

ఆ) ఆలస్యం చేయక తనపై యిసుకను గట్టుపైన రాల్చి సముద్రంలో మునుగుతుంది.

ఇ) చాలా విధాలుగా ఎంతో పొగిడి.

ఈ) మనసులో భక్తితో చేసిన పని గడ్డిపరకంతైనా కొండవంటిది అవుతుంది.


**2. కింది పదాలు సరిచేసి అర్థవంతమైన వాక్యాలు రాయండి.**

అ) నిర్మాణం సేతువు కొనసాగాలి తొందరగా.

ఆ) సముద్రజలాలతో నా పై ప్రేమతో విదల్చుతుంది రాళ్ళమధ్యన ఇసుక నంటించుకొని తడిసి ఉడుత.

ఇ) సుగ్రీవునితో సంతోషించి తెమ్మన్నాడు శ్రీరాముడు ఉడుతను.

ఈ) శ్రీరాముడు వీపుపై మూడురేఖలు అందంగా పడినాయి దువ్వగా ఉడుతకు ప్రేమగా.



**3. కింది పట్టికలోని పదాలను కలుపుతూ వాక్యాలు రాయండి.**

| | |
|---|---|
| అ) వానరులు సముద్రంపై వారధి | తెమ్మన్నాడు. |
| ఆ) నలుడు సేతువు నిర్మాణం | నిమిరాడు. |
| ఇ) శ్రీరాముని పాదపద్మాలను మనసులో | చేస్తున్నది. |
| ఈ) ఉడుత ప్రేమతో సహాయం | చేస్తున్నాడు. |
| ఉ) సుగ్రీవుని పిలిచి ఉడుతను | నిలుపుకుంది. |
| ఊ) శ్రీరాముడు ఉడుతను ప్రేమతో | నిర్మిస్తున్నారు. |

**ఉదా- వానరులు రాళ్ళను చెట్లను తెచ్చివేస్తున్నారు.**

**4. కింది ప్రశ్నలకు పాఠం ఆధారంగా జవాబులు రాయండి.**

అ) వానరసైన్యం సేతువు కట్టడానికి ఏమేమి తెచ్చింది?

ఆ) శ్రీరామకార్యమునకు సాయం చేసి త్వరగా పూర్తి చేయాలనుకున్నది ఎవరు?

ఇ) లక్ష్మణుణ్ణి పిలిచి రాముడు ఏమి చెప్పాడు?

ఈ) ఉడుత అనే పదానికి బదులుగా ఇంకొక పదం వాడారు. ఆ పదమేది? ఆపాదాన్ని పూర్తిగా రాయండి.



తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

## III. స్వీయరచన



**1. కింది ద్విపద భావాన్ని మీ సొంత మాటల్లో రాయండి.**

పొందుగా లక్ష్మణ పొర్లదే చూడు
ముందఱ నొక తరుమూషకం బెలమి
నా మీద భక్తి యున్నతగతిఁ బూని
తామేను జలముల దడిపి గట్టునకు.

**2. కింద ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో జవాబులు రాయండి.**

అ) ఈ పాఠంలో వానర వీరులు ఇద్దరి పేర్లు ఇవ్వబడినాయి. వారితో బాటు ఇంకా వానర సైన్యం ఉంది. వారిలో కొందరి పేర్లు రాయండి.

ఆ) మీరు పాల్గొన్న శ్రమదానం / పరిశుభ్రతా కార్యక్రమం మొదలైనవాటిలో ఏదైనా ఒక దానిని గురించి నాలుగు మాటలు రాయండి.

**3. కింద ప్రశ్నలకు పదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.**

అ) 'ఉడుత సాయం' పాఠం సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

ఆ) సాయంచేసే పక్షులు, జంతువుల గూర్చి పది వాక్యాల్లో రాయండి.

ఇ) ఏదైనా ఒక నిర్మాణ కార్యక్రమంలో ఉండాల్సిన అంకిత భావాన్ని గురించి రాయండి.

## IV. పదజాలం



**1. కింది జాతీయాలను సొంత వాక్యాలలో ఉపయోగించి రాయండి.**


అ) ఉడుత సాయం | ఆ) అగ్నిపరీక్ష

ఇ) సీత కష్టాలు | ఈ) సుగ్రీవాజ్ఞ

ఉ) నిప్పుతొక్కిన కోతి | ఊ) అన్నమో రామచంద్రా

**2. కింది పేరాను చదివండి. నాలుగు ప్రశ్నలు తయారుచేయండి.**

సీతను వెదకడానికి వానరవీరులు దక్షిణ సముద్రతీరము వరకు వెళ్ళారు. ఉవ్వెత్తుగా ఎగసి పడుతున్న అలలను, అగాధమై, ఎంతదూరమో తెలియని సముద్రాన్ని చూసి ఆగారు. ఒకరు "నేను ఒక యోజనం దూరం లంఘించగలను" అన్నాడు. మరొకడు నేను మూడు యోజనాలు అన్నాడు. జాంబవంతుడు "నేను పూర్తి సముద్రాన్ని లంఘించగలను. కాని తిరిగి రాగలనా అనే సందేహమున్నది" అన్నాడు. హనుమంతుడు మాత్రము ఏమీ మాట్లాడక కూర్చున్నాడు. జాంబవంతుడు హనుమను చూసి "హనుమా! అమిత బలశాలివి; లంకకు వెళ్ళి తిరిగి రాగల సమర్థుడవు నీవే! లే! లేచి విజృంభించు", అన్నాడు.



**3. కింద గీత గీసిన మాటలకు అర్థాలను రాయండి.**

అ) గొబ్బున సేతువు పూర్తి కావలెనని ఉడుత తలచింది.

ఆ) వానరులు వార్ధిపై సేతువును కట్టిరి.

ఇ) ఉడుత వనధిలో మునిగి యిసుకలో పొర్లాడింది.

ఈ) పశువులు తృణము మేస్తాయి.

ఉ) శ్రీరాముడు ఉడుతను ప్రస్తుతించాడు.

**4. పాఠాన్ని చదవండి. సమానార్థక పదాలను రాయండి.**

ఉదా :-

| | | | | |
|---|---|---|---|---|
| వార్ధి | = | సముద్రము, | వనధి, | కడలి |
| సేతువు | = | _______ | _______ | _______ |
| కమలములు | = | _______ | _______ | _______ |

## V. సృజనాత్మకత



**కింది వాటిలో ఒక దానికి సమాధానం రాయండి.**

అ) ఈ పాఠాన్ని నాటకీకరణ చేయండి. అభినయించండి.

ఆ) గేయ రూపంలో రాయండి. రాగయుక్తంగా పాడండి.

## VI. ప్రశంస



**కింది వాటిలో ఒక దానికి సమాధానం రాయండి.**

అ) బాలల బొమ్మల రామాయణాన్ని చదవండి. మిత్రులతో చర్చించండి.

ఆ) రామాయణ సంబంధమైన పాటలు, పద్యాలు తెలుసుకొని పాడండి.

ఇ) ఈ పాఠాన్ని గేయంగా పాడవచ్చు. రాగయుక్తంగా పాడండి.

## VII. భాషాంశాలు



**1. కింది పదాలు ఏ సమాసమో గుర్తించండి.**

అ) మూడు చేపలు


ఆ) నవ రసాలు

ఇ) ఆరు ఋతువులు


ఈ) సప్త ఋషులు

ఉ) ఏడు తరాలు

**2. కింది పదాలను గమనించండి.**



| | | |
|---|---|---|
| కాయ + కూరలు | → | కాయగూరలు |
| అక్క + చెల్లెళ్ళు | → | అక్క సె ల్లెళ్ళు |
| టక్కు + టెక్కులు | → | టక్కు డె క్కులు |
| అన్న +తమ్ములు | → | అన్న ద మ్ములు |
| ఊరు + పల్లెలు | → | ఊరు వ ల్లెలు |



పైన చూస్తున్న పదాలన్నీ ద్వంద్వ సమాస పదాలే కదూ! ఆయా పదాలను విడదీసినప్పుడు, కలిపినప్పుడు కలిగిన మార్పులను పరిశీలించండి.

కూ → గూ; చె → సె

టె → డె; త → ద

ప → 'వ'లుగా మారాయి కదూ!

| |
|---|
| ఇక్కడ ఓ విషయాన్ని తెలుసుకుందాం |
| క, చ, ట, త, ప అనే అక్షరాలను "పరుషములు" అని గ, జ, డ, ద, బ లను "సరళము" లని అంటాం. |

ద్వంద్వ సమాస పదాల్లో క, చ, ట, త, ప లు అనగా పరుషములు గ, స, డ, ద, వ లుగా మారాయి.

ఇలా మారడం వల్ల ఏర్పడే సంధిని 'గ, స, డ, ద, వ ఆదేశసంధి' అని అంటాం.



## ప్రాజెక్టు పని

**రామాయణాన్ని చాలామంది కవులు రచించారు. వారి వివరాలను సేకరించి పట్టికలో రాసి ప్రదర్శించండి.**



## నేనివి చేయగలనా..?




| | | |
|---|---|---|
| 1. | ఈ పాఠాన్ని నేను రాగయుక్తంగా పాడగలను. | ఔను / కాదు |
| 2. | ఈ పాఠం భావాన్ని సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | ఇందులోని నూతన పదాలను సొంత వాక్యాలలో ప్రయోగించగలను. | ఔను / కాదు |
| 4. | ఈ పాఠాన్ని నాటకీకరణ చేయగలను. | ఔను / కాదు |

**"చేసిన సేవకు, సహాయానికీ కృతజ్ఞతను ఆశించవద్దు"**

యూనిట్ - II

# 4. ప్రకృతి

## ఆలోచించండి - మాట్లాడండి




**ప్రశ్నలు:**

1. చిత్రంలోని వ్యక్తి ఏం చేశాడు?
2. చెట్టు ఏమంటున్నది?
3. చెట్టు ఎలాంటిది?
4. మనిషి ఎలాంటివాడు?
5. ఈ చిత్రం ద్వారా మీరు గ్రహించింది ఏమిటి?


**ఉద్దేశం :** ప్రకృతిలో దాగి ఉన్న ఔషధవిలువల గురించి తెలపడమే ఈ పాఠం ఉద్దేశం.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రం గురించి మాట్లాడండి. జంతువులు ఏం మాట్లాడుకుంటూ ఉండవచ్చో ఊహించి చెప్పండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాల గురించి మీ మిత్రులతో చర్చించండి?
4. తెలియని పదాల అర్థాలను పుస్తకం చివరన ఉన్న 'పదాలు - అర్థాలు' పట్టిక చూసి తెలుసుకోండి.

నేను ప్రకృతిని. మీకు కనిపించే ప్రతిదీ నా సంతానమే. అంటే అన్ని రకాల జీవులు, చెట్లు, పర్వతాలు, జంతువులు, రకరకాల పక్షులు, నీరు, గాలి మొదలైనవి. అందమైన జలపాతాలతో రంగురంగుల పూలమొక్కలతో,రకరకాల చెట్లతో హిమాలయ పర్వత సౌందర్యాలతో, ప్రవహించే నదులతో, సముద్రాలతో ఎంతో అందంగా ఉంటాను. నన్ను ఇష్టపడనివారు, ఆరాధించనివారు ఉండరన్నది నిజం! కవులు చేసే పొగడ్తలకు నేను ఉబ్బి తబ్బిబ్బౌతాను.

నా బిడ్డల్లో నాకు చాలా ఇష్టమైనవి చెట్లు. చెట్లు ఎందరికో ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నాయి. మానవులు, సకల చరాచర జీవులు సజావుగా జీవించాలంటే చెట్లు ఎంతో అవసరం. సూర్యకాంతిని, గాలిలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించి చెట్లు జంతువులకు జీవనాధారమవుతున్నాయి. అందుకే మీవారు "వృక్షో రక్షతి రక్షితః" అంటారు. వృక్షాలను మీరు కాపాడితే అవి మిమ్ములను కాపాడుతాయని అర్థం. నన్ను ప్రేమించే కవులు పూలకంటే ప్రియమైనవి, మొక్కల కంటే అవసరమైనవి ఈ విశ్వంలో ఏమీ లేవని అంటున్నారు. నాలో ఒదిగి ఎదిగిన ప్రతి చెట్టూ గొప్ప ప్రయోజనాన్నిస్తుంది సుమా!



చిన్నారులారా! మొక్కలు పెంచండి, అన్ని ప్రాణులనూ రక్షించండి. వేప, రావి, మర్రి, చింత, తులసి, నేరేడు కానుగ చెట్లు ప్రాణవాయువును ఎక్కువగా విడుదల చేస్తాయి. వెదురు, చింత, పొగడ, మామిడి చెట్లు సల్ఫర్ డై ఆక్సైడ్‌ను పీలుస్తాయి. టేకు, మద్ది అశోక, గన్నేరు ధూళిని సంగ్రహిస్తాయి. అందుకే పట్టణ ప్రాంతాల్లో రోడ్డుకు దగ్గరగా ఉన్న చోట ఇలాంటి చెట్లు పెంచండి. వాహనాలు, కర్మాగారాలనుండి వచ్చే కాలుష్య ప్రాంతాలలో వీటిని విధిగా పెంచండి. 1928 జులైలో రవీంద్రనాథ్ ఠాగూర్ వన మహోత్సవానికి నాందిపలికారు యాభై టన్నులున్న ఒక చెట్టు 50 సంవత్సరాల జీవితకాలానికి సరిపోయే ఆక్సిజన్‌ను అందిస్తుంది.


వేపచెట్లు, తుమ్మ చెట్లులేని ఊళ్ళేలేవు. వేపాకుల్లోని ఆజాడిరక్టిన్ అనే పదార్థం క్రిమికీటకాలను చంపుతుంది. అందుకే మీరు గుమ్మాలకు కట్టుకుంటూ ఉంటారు. చర్మరోగాలకు, విషజ్వరాలకు, పంటినొప్పులకు వేప అద్భుతంగా పని చేస్తుంది. కీళ్ళనొప్పులకు తుమ్మ ఆకులను, తోళ్ళను శుభ్రపరచుటకు మెత్తన జేయటానికితుమ్మ బెరడును వాడుకుంటున్నారు. ఈ రెండు చెట్లు గృహోపకరణాలకు, రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి.

తులసి చెట్టును ప్రాచీన కాలం నుండి ఆరాధిస్తున్నారు. ఎందుకో తెలుసా! తులసి ఆకుల రసం దగ్గు, శ్వాసకోశ సంబంధవ్యాధుల, చర్మవ్యాధులనివారణకు, కంఠశుద్ధికి పని చేస్తుంది. పుదీనా ఆకుల్లోని రసం తలనొప్పి, కీళ్ళు, కండరాల

నొప్పుల నివారణకు ఉపయోగపడుతుంది. సరస్వతీ ఆకుల్లో ఎసియాటికోసైడ్ వెల్లరీన్ అనే పదార్థాలు ఉన్నాయి. అవి జ్ఞాపక శక్తి పెరుగుదలకు, రక్తశుద్ధికి, కీళ్ళనొప్పులకు, నరాల బలహీనత నివారణకు వాడుతున్నారు.


అందరికీ మధురసాల ఫలరాజు మామిడి అని తెలుసు కదా! మామిడి పండ్లను చూస్తే నోరూరుతుంది కదూ! వయసుతో నిమిత్తం లేకుండా మీరందరూ ఇష్టపడతారు. మనుషుల హృదయాన్ని రంజింపజేసే రసరాజు మామిడి. మానవులకు ఎంతో ఉపయోగపడుతున్న ఈ బిడ్డంటే నాకెంతో ఇష్టం. మామిడి ఆకులు, కొమ్మలు, జిగురు, పువ్వులు, బెరళ్ళలో కూడా ఔషధ గుణాలున్నాయి. ఓ గ్లాసుడు మామిడి రసంలో నాలుగు చెంచాల తేనెను కలిపి రోజుకోసారి తీసుకుంటే పిత్తాశయ సంబంధవ్యాధిని నిరోధిస్తుంది. పచ్చి మామిడికాయ, మామిడి చిగుళ్ళతో చేసిన పచ్చడి లేదా పప్పు కాలేయ బలానికి, మామిడి తొక్క విరేచనాలు తగ్గడానికి ఉపయోగపడుతుంది. మామిడి పండ్ల రసంలో పాలు, కలకండపొడి, ఏలకులు, లవంగాల పొడి చేర్చి తాగితే నోటికి రుచి కలుగుతుంది. మామిడి జిగురుకు నిమ్మరసం కలిపి గంధంలా పూస్తే గజ్జివంటి చర్మరోగాలు పోతాయి. మామిడి జీడిని మెత్తని పిండిలా చేసి,, బెల్లం కలిపి పిల్లలకు తినిపిస్తే పొట్టలోని నులిపురుగులు నశిస్తాయి. పువ్వులను ఎండబెట్టి పొడి చేసి తేనెలో కలిపి తింటే అతిమూత్రవ్యాధి తగ్గుతుంది. మొత్తానికి అందులో విటమిన్- ఎ, ఖనిజలవణాలు మొదలగునవి ఉంటాయి.

అలాగే భారతీయ జీవనంలో తమలపాకులకు విశిష్టస్థానముంది, పెళ్ళిళ్ళు, శుభకార్యాలు, పండుగలు, పేరంటాలు మొదలగు సందర్భాలలో తమలపాకులు వాడతారు. దీనిని తాంబూల సేవనంగా మీవాళ్ళు అలవాటు చేసుకున్నారు. ఇది శ్వాసకోశవ్యాధులకు, కఫాన్ని హరించడానికి, దగ్గు తగ్గడానికి ఉపయోగపడుతుంది.



ఇలా నా గురించి చెప్పుకుంటూ పోతే మనిషి, జంతువులు తినే ప్రతీ మొక్క, చెట్టు వాటి ఆకులు, బెరడు, కాండం, పండ్లు, వేళ్ళు, మొదలగు వాటిలో ఆరోగ్య పరిరక్షణ ఉంది. మీ పూర్వీకులు అడవిలో ఆకులు, పండ్లు మొదలగువి తినే జీవించేవారు. ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు.

నాలో ఎన్ని ఉన్నా! నన్ను వణికిస్తున్న సమస్య కాలుష్యం. నన్నేకాదు, నేడు ప్రపంచాన్ని వణికిస్తున్నది కూడా కాలుష్యమే! ప్లాస్టిక్‌తో, వాహనాల, కర్మాగారాల చెడు వాయువులతో, చెడురసాయనాలతో, మానవుల అత్యాశతో అడవులు నరకడంతో నేను, నాపై ఉన్న గాలి, నీరు, పర్యావరణం కలుషితమవుతున్నాం. ఇలాగే ఉంటే నేనేమవుతానో నాకే తెలియదు. అందుకే నాబిడ్డలను పెంచండి. నన్ను రక్షించండి. నేను బాగుంటే ప్రాణులన్నీ బాగుంటాయి. నేను చెప్పినట్లు చేస్తారు కదూ! సెలవా! ఇక ఉంటాను.



**కవిపరిచయం:**

**ఆధారగ్రంథాలు**

1. ఆచారాలు - శాస్త్రీయత - శ్రీపాటిల్ నారాయణరెడ్డి
2. నిత్యజీవితంలో సైన్స్, - డా॥రాజూరు రామకృష్ణారెడ్డి

## ఇవి చేయండి

## I. వినడం-మాట్లాడడం



అ) ఆత్మకథను ఎవరు చెపుతున్నారు? ఎందుకు చెపుతున్నారు? మీ మాటల్లో చెప్పండి.

ఆ) ప్రకృతి పరిరక్షణకు మీరేం చేస్తారో మీ సొంతమాటల్లో చెప్పండి.

## II. చదవడం, అవగాహన చేసుకోవడం



**1) కింది వాక్యాలు చదవండి. పాఠంలో అవి ఎక్కడ వచ్చాయి? వాటి భావం రాయండి.**

అ) "వృక్షో రక్షతి రక్షితః"
ఆ) సల్ఫర్ డై ఆక్సైడ్‌ను ఎక్కువగా పీల్చే చెట్లు
ఇ) ఆజాడిరక్టిన్ అనే పదార్థం క్రిమికీటకాలను చంపుతుందట.
ఈ) చర్మవ్యాధులకు, దగ్గుకు పని చేస్తుంది.

**2) కింది పేరాను చదవండి. పేరాకు శీర్షిక రాయండి. పేరాలోని ముఖ్యమైన 5 పదాలు రాయండి.**

ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం జీవవైవిధ్యం రకరకాల ముప్పులను ఎదుర్కొంటుంది. పారిశ్రామికీకరణ, ప్రపంచీకరణ వ్యాపార – వాణిజ్యపరమైన లాభాపేక్ష తదితర కారణాలతో జీవవైవిధ్యం ముంపు బారిన పడుతుంది. హంసవంటి పక్షి జాతులు పురాణాలకే పరిమితమయ్యాయి. ఇటీవల మన జీవిత కాలంలోనే 'డోడో' పక్షిజాతి అంతరించి పోవడం గమనార్హం. ఇప్పుడు మన కళ్ళ ముందే పెద్దపులి, పిచ్చుక, రాబందులు తదితర జీవజాతులు అంతరించే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. భారత దేశంలో గుర్తించిన మంచినీటి చేపల జాతుల్లో 70 శాతం నశించిపోయే ప్రమాదం అంచుల్లో ఉన్నాయి.

జీవవైవిధ్యాన్ని పరిరక్షించడానికి ప్రపంచ వ్యాప్తంగా అడవులు, గడ్డి మైదానాలు, జలరాశులను రక్షిత ప్రాంతాలుగా గుర్తిస్తున్నారు. ఈ దిశగా జాతీయ ఉద్యానవనాలు, వన్యమృగ సంరక్షణకేంద్రాలు, అభయారణ్యాలు, రక్షిత జీవమండలాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది.

**3) పాఠాన్ని చదివి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

అ) ప్రాణులు హాయిగా జీవించాలంటే ఏం చేయాలి?
ఆ) మామిడి గొప్పతనం ఏమిటి?
ఇ) ఔషధ గుణాలు కల్గిన కొన్ని చెట్లను గురించి రాయండి.
ఈ) ఈ పాఠం ద్వారా మీరు తెలుసుకున్న శాస్త్రీయ అంశాలు ఏవి?

## III. స్వీయరచన



**1) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో జవాబులు రాయండి.**

అ) ప్రకృతిలో కనిపించే అందమైన ప్రదేశాలను గురించి రాయండి.
ఆ) మర్రి, చింత, కానుగ చెట్లవల్ల ఉపయోగాలు రాయండి.
ఇ) "చెట్లే ప్రగతికి మూలాధారం" ఎందుకో రాయండి.
ఈ) 'చెట్లలో ఉండే ఏదో ఒక భాగం, లేదా మొత్తం మనకు ఉపయోగపడుతుంది' దీనిపై మీ అభిప్రాయం రాయండి.

**2. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాలలో జవాబులు రాయండి.**

అ) అడవులవల్ల ఉపయోగాలు రాయండి.
ఆ) సకల చరాచర జీవులు సజావుగా జీవించాలంటే చెట్లు ఎంతో అవసరం. దీన్ని సమర్థిస్తూ రాయండి.


తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

## IV. పదజాలం



**1) గీత గీసిన పదాలకు సమానమైన అర్థమిచ్చే పదాలు పాఠంలో ఉన్నాయి. వాటిని వెతికి ఎదురుగా రాయండి.**

అ) చెట్లను మనం రక్షిస్తే అవి మనను రక్షిస్తాయి.

ఆ) ఎన్నోరకాల జబ్బులకు మొక్కలు మంచి మందులుగా ఉపయోగపడుతున్నాయి.

ఇ) కలపతో ఎన్నోరకాల పనిముట్లను తయారుచేసుకోవచ్చు.

ఈ) మామిడి పండు తియ్యగా ఉంటుంది.

ఉ) ప్రకృతిలోని అందాలు మనలను ఆనందింపజేస్తాయి.

**2) కింది వాక్యాలలో గీతగీసిన పదానికి వ్యతిరేకపదం రాసి, దానినుపయోగించి సొంతవాక్యం రాయండి.**

అ) పర్యావరణాన్ని రక్షించుకోవలసిన అవసరం ఉంది.

ఆ) మన ప్రాచీన గ్రంథాలలో ఎంతో విజ్ఞానం దాగి ఉంది.

ఇ) ప్రతి చెట్టువల్లా ఏదో ఒక ప్రయోజనం ఉండి ఉంటుంది.

**3. కింది ఆధారాలతో ఖాళీలు పూరించండి.**

అ) చర్మరోగాలకు అద్భుతంగా పని చేసేది □□ ఆకు

ఆ) కీళ్ళనొప్పులకు ఔషధంగా వాడేది □□ ఆకు

ఇ) దగ్గు తగ్గడానికి వాడేది □□□ ఆకు

ఈ) జ్ఞాపకశక్తి కోసం వాడేది □□□□ ఆకు

ఉ) భోజనం తర్వాత వేసుకునేది □□□ ఆకు

## V. సృజనాత్మకత



**కింది వాటిలో ఒక దానికి సమాధానం రాయండి.**

అ) పాఠం ఆధారంగా భూమాత లాగ ఏకపాత్రాభినయం చేయండి.

ఆ) ప్రకృతి సౌందర్యాన్ని సూచించే చిత్రాన్ని గీయండి. దాన్ని గురించి రెండు వాక్యాలు రాయండి.

## VI. ప్రశంస



**కిందివాటిలో ఒకటి చేయండి.**

అ) మొక్కలు పెంచండి. ఈ కార్యక్రమాన్ని సమాజంలో అందరూ చేయవలసిన ఆవశ్యకతను తెలుపుతూ కరపత్రం రాయండి.

ఆ) ప్రకృతి పరిరక్షణకు చెట్లే మూలాధారం అనే అంశంపై నినాదాలు రాయండి, ప్రదర్శించండి.

## VII. భాషాంశాలు



**1. "అదిగదిగో మేడ, మేడకున్నది గోడ, గోడపక్కన నీడ, నీడలో కోడెదూడ, దూడ వేసింది పేడ"**

దీనిలో పై కవితలో ప్రతి వాక్యం చివరా 'డ' అనే అక్షరం మళ్ళీ మళ్ళీ వచ్చింది. (పునరావృతం అయింది)

కవితకు అందం తెచ్చింది. వినసొంపుగా తయారయ్యింది. ఇది 'డ' అనే శబ్దప్రయోగం వల్ల వచ్చింది కాబట్టి దీనిని 'శబ్దాలంకారం' అంటారు.


**2. కింది వాక్యం గమనించండి.**

ఉదా॥ 'నాయనా! నేను నిన్నేమన్నా అన్నానా? నీవు నన్నేమన్నా అన్నావా?'

పై వాక్యంలో 'న' అనే అక్షరం అనేకసార్లు వచ్చింది. ఇలా ఒకే అక్షరం అనేకసార్లు రావడాన్ని 'వృత్త్యనుప్రాస' అలంకారం అంటారు. (వృత్తి అంటే ఆవృత్తి అని అర్థం. ఆవృత్తి అంటే మళ్ళీ మళ్ళీ రావడం.)

మనుషులు అందంగా కనిపించడానికి ఎన్నోరకాలుగా అలంకరించుకుంటారు. అలాగే కవి తన కవిత అందంగా, ఆకర్షణీయంగా ఉండటంకోసం కొన్ని అలంకారాలు చేస్తాడు. అలాంటి అలంకారాలే ఇవి.

**3. కింది కవితల్లో ఏ అలంకారాలున్నాయో గుర్తించండి. కారణాలు చర్చించండి.**



అ) "భాగవతమున భక్తి
భారతములో యుక్తి
రామకథయే రక్తి
ఓ కూనలమ్మ"

జ. ______________________

ఆ) "గుండెలో శూలమ్ము గొంతులో శల్యమ్ము"

జ. ______________________

ఇ) కాకి కోకిల కాదుకదా!

జ. ______________________

ఈ) లచ్చి పుచ్చకాయ తెచ్చి ఇచ్చింది.

జ. ______________________

**4. కాల భేద వాక్యాల గురించి కింది తరగతుల్లో చదువుకున్నారు. మరోసారి గుర్తుచేసుకుందాం.**

కింది వాక్యాలు చూడండి.

అ) రాజు నిన్న సినిమా చూశాడు. (భూతకాలం)

ఆ) గీత బట్టలు కొంటున్నది. (వర్తమానకాలం)

ఇ) గోపాల్ రేపు ఊరికి వెళతాడు. (భవిష్యత్కాలం)

పై వాక్యాలలో చూశాడు, కొంటున్నది, వెళతాడు అను క్రియలు జరిగిపోయిన, జరుగుతున్న, జరిగబోయే పనులను తెలుపుతున్నాయి కదా! ఇలాంటివే మరికొన్ని వాక్యాలు రాయండి.



తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

### 6. కింది వాక్యాలను రెండు వాక్యాలుగా విడదీసి రాయండి.

అ) గోపి నియమబద్ధంగా పనిచేస్తూ, చదువు బాగా చెప్పేవాడు.

ఆ) గాంధీగారికి చిన్నప్పుడు వ్యాయామం, క్రికెట్టు ఇష్టం లేదు.

ఇ) తెలివితేటలు ఉపయోగించి, కృషితో చదవాలి.

ఈ) నిజం మాట్లాడుతూ, నిజాయితీగా వ్యవహరించాలి.

ఉ) ఇప్పుడు ఉపాధ్యాయుడిని, వారి పాఠాన్ని గుర్తుచేసుకున్నాను.



## ప్రాజెక్టు పని

చెట్లు వాటి ప్రయోజనాలు, చెట్లు నరికి వేయడంవల్ల నష్టాలను తెలిపే పాటలను, కవితలను సేకరించండి. ప్రదర్శించండి.



## నేనివి చేయగలనా..?



| | | |
|---|---|---|
| 1.. | పాఠంలోని ముఖ్యాంశాలను చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠం ధారాళంగా చదవగలను. చదివిన పేరాలోని కీలక పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | అడవుల ప్రాముఖ్యతను, పర్యావరణం గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | భూమాత ఏకపాత్రాభినయం చేయగలను. | ఔను / కాదు |


*"ఉత్తమమైన మిత్రుడుంటే*
*దివ్యౌషధాలతో పనిలేదు"*

యూనిట్ - II

# 5. మెట్లు

-అడవి బాపిరాజు

**ఆలోచించండి - మాట్లాడండి**




ప్రశ్నలు:

1. భక్తులు గుడికి చేరడానికి ఏం చేస్తున్నారు?
2. పిల్లలు బడిలోకి వెళ్ళడానికి ఏం చేస్తున్నారు?
3. పుస్తకాలు పట్టుకున్న వ్యక్తి ఎక్కడికి వెళుతున్నాడు? ఎందుకు?
4. పై చిత్రానికి - లక్ష్యసాధనకు ఎలాంటి సంబంధం ఉందని అనుకుంటున్నారు?

**ఉద్దేశం:** ఆధునిక కవితా రీతులను పరిచయం చేయడం. తరతరాలుగా అనగా చరిత్ర కాలం నుండి నేటి వరకు మెట్లు ప్రగతికి సూచికలు అని చెప్పడం, మెట్ల ఉపయోగాల గురించి చెప్పడం ఈ పాఠం ఉద్దేశం.


**దీన్ని అడవి బాపిరాజు రాశారు.**

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రాల గురించి మాట్లాడండి.
2. పాఠాన్ని చదవండి. తెలియని పదాల కింద, పాదాల కింద గీతలు గీయండి.
3. అర్థం కాని పదాలను, పాదాలను మీ మిత్రులతో చర్చించండి.
4. తెలియని పదాల అర్థాలను పుస్తకం చివరన ఉన్న 'పదాలు - అర్థాలు' పట్టిక చూసి తెలుసుకోండి.



తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ



మెట్లు మెట్లు
రాతి మెట్లు
కారు నల్ల
రాతి మెట్లు

ఎగసి ఎగసి
ఏ సీమల
ఏ పథాల
చేర్చునవో,

మెట్లు మెట్లు
రాతి మెట్లు
కారు నల్ల
రాతి మెట్లు

కోట్ల కోట్ల
గుణ గణాల
అడుగుల బడి
అరిగి పోయి
అడుగుల బడి
తరిగి పోయి
అరిగి పోయి
తరిగి పోయి

మెట్లు మెట్లు
రాతి మెట్లు
కారు నల్ల
రాతి మెట్లు


చిన్న అడుగు
కన్నె అడుగు
చిట్టి అడుగు
పొట్టి అడుగు
కరకు పదం
కరగు పదం
రక్త పదం
భక్త పదం
పాపి పదం
పరమ పదం
యుగ యుగాల పదములతో
రక రకాల అడుగులతో,
అరగి .. అరగి..
తరిగి .. తరిగి..

మెట్లు మెట్లు
రాతి మెట్లు
కారు నల్ల
రాతి మెట్లు

కడియా, లం
దెలు, గజ్జెలు,
వడి వడి ము
వ్వలు, గొలుసులు
గలగల మన
గణగణ మన
అంటి అంటి
ప్రవహించే

అడుగులు, అడుగులు,
అడుగులు ....!

మెట్లు మెట్లు
రాతి మెట్లు
కారు నల్ల
రాతి మెట్లు !
ఎగసి, ఎగసి,
ఏ పథాల చేర్చునవో?
ఎగసి, ఎగసి
ఏ సీమల కూర్చునవో!
ఎగసి, ఎగసి,
ఏ దర్శన మిచ్చునవో!
ఎగసి, ఎగసి,
ఎగసి, ఎగసి,
మెట్లు మెట్లు
రాతి మెట్లు
కారు నల్ల
రాతి మెట్లు



**కవిపరిచయం:**

| | | |
|---|---|---|
| 1.కవిపేరు | : | అడవి బాపిరాజు |
| 2.కాలం | : | 1895 - 1952 |
| 3.జన్మస్థలం | : | భీమవరం - పశ్చిమగోదావరి జిల్లా |
| 4.రచనలు | : | నారాయణరావు, తుఫాను, కోనంగి, జాజిమల్లి, నరుడు, హిమబిందు, అడవి, శాంతిశ్రీ, అంశుమతి, గోనగన్నారెడ్డి వంటి నవలలు, నవలికలు. |
| | | మీజాన్ దినపత్రికకు సంపాదకత్వం వహించారు. |



**భావం:**

అదిగో, ఆ మెట్లను చూడండి, అవి రాతిమెట్లు, దట్టమైన నల్లరాతిమెట్లు.

ఆ మెట్లు మనలను ఏ మార్గానికో తీసుకుపోతాయి! ఏ ప్రాంతానికో (గమ్యానికో) చేరుస్తాయి. (ఇక్కడ మెట్లంటే మనం కోరుకున్న చేరుకోవలసిన గమ్యానికి తీసుకుపోయే సాధనాలు)

ఈ మెట్లగుండా రకరకాల స్వభావాలు కలవారు నడచివెళ్ళారు. వాళ్ళ పాదాలకింద బడి ఈ మెట్లు అరిగిపోయాయి, తరిగిపోయాయి.

ఈ మెట్లమీద చిన్నవాళ్ళు, పెళ్ళికాని ఆడపిల్లలు అడుగు పెట్టారు. బుజ్జిపిల్లల చిట్టిపొట్టి అడుగులూ పడ్డాయి. కసాయివాళ్ళ కఠినమైన అడుగులు, కరుణ గలిగిన వారి మెత్తని అడుగులు ఈ మెట్ల ద్వారానే సాగాయి. వివిధ కాలాలకు చెందిన వారి అడుగులు, ఈ వివిధ తత్త్వాలకు చెందిన వారి అడుగులు పడి ఈ మెట్లు అరిగిపోయాయి. తరిగిపోయాయి.

అడుగులు వేస్తున్నప్పుడు కాళ్ళకు ధరించిన కడియాలు, గజ్జెలు, గొలుసులు గలగలమని, గణగణమని మోగుతుంటే చెవులకింపుగా ఉంది. కొన్ని అడుగులు అలా అలా తేలికగా పడుతూ ముందుకు కదులుతున్నాయి. మరికొన్ని వేగంగా ప్రవాహంగా సాగుతున్నాయి.

ఈ మెట్లు ఏ మార్గాలకు తీసుకుపోతాయో, ఏ ప్రాంతానికి మోసుకుపోతాయో, ఏ లక్ష్యాన్ని చూపిస్తాయో మరి?

## ఇవి చేయండి

### I. వినడం-మాట్లాడడం



1. 'మెట్లు' గేయం ద్వారా బాపిరాజుగారు మనకు ఏం తెలుపుతున్నారు?
2. ఈ గేయాన్ని లయాత్మకంగా, భావయుక్తంగా, అభినయ పూర్వకంగా పాడండి.
3. ఈ గేయంపై మీ అభిప్రాయం చెప్పండి.
4. బాపిరాజు 'మెట్లు' కవిత రాయడంలో ఉద్దేశం ఏమై ఉంటుంది?

### II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. ఈ పాఠంలో అనేక ప్రాస పదాలు ఉన్నాయి. వాటిని రాయండి.

   ఉదా:- అరిగిపోయి - తరిగిపోయి

2. "కాళ్ళ కడియాలు, గజ్జెలు అందెలున్న పాదాలు సవ్వడి చేస్తూ నడిచిన రాతిమెట్లు" ఈ అర్థాన్నిచ్చే పాఠంలోని కవితా పాదాలను రాయండి.

3. కింది పేరాను చదివి నాలుగు ప్రశ్నలు తయారు చేయండి.


   కోట్లాదిమంది పదాల కింద నల్లని రాతిమెట్లు అరిగినవి. చిన్నారులూ కన్నెపిల్లల పాదాల అడుగులతో కరిగినవి. భక్తులు, పాపుల పాదాలకింద పునీతమైనవి, తరిగినవీ మెట్లు. ఇవి ఎటువంటి మార్గానికి చేరుస్తాయో కదా!

   అ) ______________________

   ఆ) ______________________

   ఇ) ______________________

   ఈ) ______________________



4. కింది ప్రశ్నలకు పాఠం ఆధారంగా జవాబులు రాయండి.

   అ) మెట్లు ఎలా ఉన్నాయి? అవి అలా ఎందుకైనవి?

   ఆ) మెట్లు ఎందుకు ఉపయోగపడుతున్నాయి?

   ఇ) మెట్లు అనే పదాన్ని ఏ భావంతో ప్రయోగించారు?

   ఈ) మెట్లను ఉపయోగించాలనుకొనేవారు ఎటువంటివారై ఉంటారు?



తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

## III. స్వీయరచన



**1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ) "మెట్లు" అనే పదాన్ని ఏ ఏ సందర్భాలలో వాడుతామో ఊహించి రాయండి.

ఆ) ఈ పాఠంలో మీకు ఏ అంశాలు స్ఫురించాయి? అవి ఏవి?

ఇ) లక్ష్యసాధనలో "మెట్లు" గురించి రాయండి.

**2. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ) ఈ పాఠం సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

ఆ) 'మెట్లు' పాఠంవలన నీవు పొందిన స్ఫూర్తి ఏమిటి?

## IV. పదజాలం



**1. కింది పదాలను జత చేయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| అ) | చిన్నారులు | (     ) | అ) | నీచపుటడుగులు |
| ఆ) | కన్నెపిల్లలు | (     ) | ఆ) | రక్తపుటడుగులు |
| ఇ) | వీరులు | (     ) | ఇ) | పవిత్రపుటడుగులు |
| ఈ) | భక్తులు | (     ) | ఈ) | చిట్టిపొట్టి అడుగులు |
| 5) | పాపులు | (     ) | ఉ) | ఒయ్యారపు అడుగులు |

**2. కింది వాక్యాలలోని గీతగీసిన పదాల అర్థాలతో వాక్యాలను తిరిగి రాయండి.**

అ) స్వామి వివేకానంద భారతదేశంలోని అన్ని సీమలను దర్శించాడు.

ఆ) గంగానదిలో నిర్మలజలం ప్రవహిస్తుంది.

ఇ) భారతీయులు ప్రగతి పథంలో పయనించాలి.

ఈ) స్వాతంత్ర్య దినోత్సవం నాడు స్వేచ్ఛా విహంగాలు ఎగసినవి.



**3 కింది పదాలకు వ్యతిరేక అర్థాలు రాసి వాటికి సొంత వాక్యాలు రాయండి.**

అ) సుగుణం × ____________

ఆ) తరిగి × ____________

ఇ) కరకు × ____________

ఈ) ప్రవహించు × ____________

4. కింది పదాలతో సంబంధమున్న పదాలను రాయండి.

ఉదా:- భవనం - ద్వారం - ప్రహారి - మెట్లు - బాల్కనీ

అ) గుడి మెట్లు ______ ______ ______

ఆ) చిన్నారి పాప ______ ______ ______

ఇ) ఆభరణాలు ______ ______ ______

ఈ) నది ______ ______ ______

ఉ) ప్రగతి ______ ______ ______

## V. సృజనాత్మకత



కింది వాటిలో ఏదైనా ఒక దాన్ని చేయండి

**అ) గేయాన్ని పొడిగించండి.**




చదువు చదువు చదువు

ప్రగతి దారి సులువు.

- - - - - - - -

- - - - - - - -



వెలుగు వెలుగు వెలుగు

- - - - - - - - -

- - - - - - - - -

- - - - - - - - -

**ఆ) మెట్లు పాఠానికి సంబంధించిన మంచి వాక్యాలు / సూక్తులు / నినాదాలు రాయండి.**

## VI. ప్రశంస



1. మెట్లు గేయాన్ని రాగయుక్తంగా పాడిన వారిని ప్రశంసిస్తూ నాల్గు పంక్తులు రాయండి.

2. బాపిరాజు రాసిన ఇతర గేయాలను చదవండి. మీ స్నేహితులతో చర్చించండి. బాపిరాజును ప్రశంసిస్తూ ప్రశంసా పత్రం రాయండి.

## VII. భాషాంశాలు



### 1. కింది వాక్యాలు చదవండి.

అ) పాండవులు గురుదక్షిణ ఇచ్చారు.

ఆ) ప్రతి మనిషికీ దేశభక్తి ఉండాలి.

ఇ) రాజాజ్ఞవల్ల అధికారులు జాగ్రత్తపడ్డారు.

ఈ) సీతాపతి చాలా గుణవంతుడు,

ఉ) ఆ నల్లరాయి మెరుస్తున్నది.

ఊ) సీతారాములు అడవికి వెళ్ళారు.

పై వాక్యాల్లో గీతగీసిన పదాల అర్థాలను గమనించండి.

| | | |
|---|---|---|
| గురుదక్షిణ | – | గురువుకొఱకు దక్షిణ |
| దేశభక్తి | – | దేశమునందు భక్తి |
| రాజాజ్ఞ | – | రాజుయొక్క ఆజ్ఞ |
| నల్లరాయి | – | నల్లనిదైన రాయి |
| సీతారాములు | – | సీతయును, రాముడును. |

పై పదాల అర్థాలను బట్టి వేరు వేరు అర్థాలు గల రెండు పదాలు కలిసి ఒకే పదంగా ఏర్పడినట్లు తెలుస్తున్నది కదా! ఈ విధంగా అర్థవంతమైన రెండు పదాలు కలిసి, కొత్తపదం ఏర్పడటాన్నే సమాసం అంటారు.

కొన్ని అక్షరాలనుగాని, పదాలనుగాని తగ్గిస్తూ ఉచ్చారణ సౌలభ్యాన్ని కలిగించడానికి 'సమాసం' ఉపయోగపడుతుంది. సమాసంలో మొదటిపదాన్ని పూర్వపదమని, రెండవపదాన్ని ఉత్తరపదమని అంటారు.

'రామలక్ష్మణులు చాలా గొప్పవారు'.

పై వాక్యంలో నామవాచక పదాలను సులభంగా గుర్తించవచ్చు అవి 'రామలక్ష్మణులు'. ఇందులో పూర్వపదం రాముడు, ఉత్తరపదం లక్ష్మణుడు. వీటిని రాముడూ, లక్ష్మణుడూ అని విడిగా చెప్పుకొంటాం. ఈ విధంగా రెండు లేదా అంతకంటె ఎక్కువ నామవాచకాల మధ్య ఏర్పడే ఈ సమాసాన్ని 'ద్వంద్వ సమాసం' అంటారు.

◆ **కింది సమాస పదాలను ఉదాహరణలో చూపినట్లుగా వివరించండి.**

ఉదా: అన్నదమ్ములు – అన్నయును, తమ్ముడును

అ) తల్లిదండ్రులు ____________

ఆ) కూరగాయలు ____________

ఇ) కష్టసుఖాలు ____________

ఈ) విల్లమ్ములు ____________

వీటిలో రెండూ నామవాచకపదాలే ఉంటాయి. వీటిలో రెండు పదాలకు వాక్యంలో సమప్రాధాన్యం ఉంటుంది. అందువల్ల ఈ సమాసాన్ని "ద్వంద్వ సమాసం" అంటారు. పై సమాసాలన్నీ ద్వంద్వ సమాసాలే.

**2. అ) కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాస నామం తెలపండి.**

ఉదా॥ నలుదిక్కులు, నాలుగైన దిక్కులు – ద్విగు సమాసం; ఇలా సంఖ్యతో మొదలయ్యే సమాస పదాలు ద్విగు సమాసాలౌతాయి.

అ) ఎనిమి దిక్కులు ____________ ____________

ఆ) ఐదు ప్రాణాలు ____________ ____________

ఇ) అన్నదమ్ములు ____________ ____________

ఈ) త్రిమూర్తులు ____________ ____________

ఉ) న్యాయాన్యాయాలు ____________ ____________

**ఆ) కింది పేర్కొన్న సమాసాలకు విగ్రహవాక్యాలు రాసి, అవి ఏ సమాసపదాలో గుర్తించండి. కారణాలను చర్చించండి.**

అ) రవిచంద్రులు ____________

ఆ) ఎండవానలు ____________

ఇ) కూరగాయలు ____________

ఈ) సహస్రముఖంబులు ____________

ఉ) నవరసాలు ____________


ఊ) భార్యాభర్తలు ____________

ఋ) తల్లీకూతుళ్లు ____________

ౠ) చతుష్షష్టికళలు ____________

**3. కింది పదాలను విడదీసి, సంధులను గుర్తించి, సంధి జరిగిన విధాన్ని చర్చించండి.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఉదా॥ ఏమిటాకథ | = | ఏమిటి + ఆకథ | = | ఇ + అ = ఆ | = | ఇత్వ సంధి |
| అ) జీవగడ్డయి | = | ....... + ....... | = | ............. | = | ........... |
| ఆ) దేవాలయం | = | ....... + ....... | = | ............. | = | ........... |
| ఇ) వారుండిరి | = | ....... + ....... | = | ............. | = | ........... |



| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ఈ) సెలవిచ్చి | = | ....... | + | ....... | = | ............ | = | .......... |
| ఉ) కూరగాయలు | = | ....... | + | ....... | = | ............ | = | .......... |
| ఊ) ఎవరికెంత | = | ....... | + | ....... | = | ............ | = | .......... |
| ఋ) వచ్చితిరిపుడు | = | ....... | + | ....... | = | ............ | = | .......... |
| ౠ) కావ్యంబలరె | = | ....... | + | ....... | = | ............ | = | .......... |
| ఎ) కరాగ్రము | = | ....... | + | ....... | = | ............ | = | .......... |
| ఏ) కవితలల్లిన | = | ....... | + | ....... | = | ............ | = | .......... |



## ప్రాజెక్టు పని

బాపిరాజు రచించిన ఇతర కవితలను, పాటలను సేకరించండి – వాటిపై మీ అభిప్రాయాలను రాసి పట్టికపై ప్రదర్శించండి.

(లేదా)

మీ ప్రాంతంలోని గేయ కవులు – వారి రచనలు సేకరించండి, పట్టికపై ప్రదర్శించండి.



## నేనివి చేయగలనా..?




1. మెట్లు గేయాన్ని రాగయుక్తంగా పాడగలను. భావాన్ని సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు
2. పాఠంలోని జంటపదాలు / ప్రాస పదాలను గుర్తించగలను. ఔను / కాదు
3. ఈ గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. ఔను / కాదు
4. చిన్న గేయాలను రాయగలను, పాడిగించగలను. ఔను / కాదు

**"ఆశలతో కాక ఆశయాలతో జీవించాలి"**

యూనిట్-II

# 6. జాబిల్లి

**ఆలోచించండి - మాట్లాడండి**



**ప్రశ్నలు:**

1. చిత్రంలోఎవరెవరున్నారు? ఏమేమి చేస్తున్నారు? చెప్పండి.
2. వాళ్ళు ఏమేమి రాస్తున్నారని మీరనుకుంటున్నారు?
3. ఇలా అందరు కలసి పనిచేయడంవల్ల కలిగే ప్రయోజనమేమి?

**ఉద్దేశం:** పిల్లలలో అద్భుతమైన సృజనాత్మకత, నిర్వహణ సామర్థ్యాలు ఉంటాయి. వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి అందుకు అవసరమైన పరిస్థితులను కల్పిస్తే వారు అద్భుతమైన ఫలితాలను సాధిస్తారని చెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

**విద్యార్థులకు సూచనలు:**


1. పాఠం చిత్రం చూడండి. ఏం జరుగుతోందో ఊహించి చెప్పండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. తెలియని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న పదాల పట్టికలో తెలియని పదాల అర్థాలను చూసి తెలుసుకోండి.



తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

పంద్రాగష్టు ఉత్సవాలు ముగిశాయి. పిల్లలంతా ఇళ్ళకు వెళ్ళారు. తొమ్మిదో తరగతి చదువుతున్న సందీప్ మాత్రం ఏదో ఆలోచిస్తూ పాఠశాల ద్వారం దగ్గరే నిల్చుండి పోయాడు. ద్వారం ముందు నిల్చున్న సందీప్‌ను చూసిన బంట్రోతు నారాయణ 'ఏం బాబు! ఇంటికెళ్లలేదేమి? ఒంటరిగా నిల్చున్నావ్?' అని అడిగాడు. 'నాకు మన ప్రధానోపాధ్యాయులతో మాట్లాడాలని ఉంది. అందుకే ఆయన బయటకెప్పుడొస్తారా అని ఎదురు చూస్తూ నిల్చున్నాను' అన్నాడు సందీప్. 'అయ్యో బాబు! సార్ ఏదో కార్యాలయపని చేసుకుంటున్నారు. ఆలస్యమౌతుందేమో! దా! లోపలికి రా! నేను తీసుకెళ్లుతాను' అని సందీప్‌ను ప్రధానోపాధ్యాయుల దగ్గరికి తీసుకెళ్లాడు నారాయణ.

✪ ✪ ✪




'సందీప్! ఏం ఒంటరిగా ఎందుకు నిల్చున్నావ్' అడిగాడు ప్రధానోపాధ్యాయులు. సార్! ఈ రోజు మీరిచ్చిన ఉపన్యాసం నాకు చాలా నచ్చింది. నేను మన పాఠశాల గురించి ఏదైనా ఒక మంచి పని చేయాలని అనుకుంటున్నాను' అని అన్నాడు సందీప్.

ప్రధా : ఏం చేయాలనుకుంటున్నావ్?

సందీప్ : ప్రజాస్వామ్యంలో పత్రికలు నాల్గో స్తంభం లాంటివి అన్నారు కదా!

ప్రధా : ఔను! నిజమే.

సందీప్ : మన పాఠశాలకు కూడా ఓ పత్రిక ఉంటే బాగుంటుంది సార్! అందుకు నా వంతు ప్రయత్నం చేద్దామనుకుంటున్నాను.

ప్రధా : అద్భుతం! ఎంత మంచి పనో! ఆలస్యమెందుకు? పనిని ప్రారంభించు. నా సహాయ సహకారాలు నీకు పూర్తిగా ఉంటాయి.

సందీప్ : ఎప్పటిలోగా పూర్తి చేయాలిసార్?

ప్రధా : ఉపాధ్యాయ దినోత్సవంలోపే.

సందీప్ : సరే సార్! వస్తాను.


మహదానందంతో ఇంటిముఖం పట్టాడు సందీప్. సందీప్ వాళ్ళ అమ్మనాన్నలు నిరక్షరాస్యులు; కాని చక్కటి ఆలోచనా పరులు. బాబు చెప్పే ప్రతి మాటను శ్రద్ధగా వింటారు. మంచి విషయాల్లో చక్కని ప్రోత్సాహమిస్తారు. ఈ విషయంలో కూడా ప్రోత్సహించారు. తల్లిదండ్రుల ఆశీస్సులందుకున్న సందీప్ తనకు మంచి మిత్రులైన కార్తిక్, పవన్, శ్రీనివాస్‌ల ఇళ్లకు వెళ్ళాడు. విషయమంతా చెప్పాడు. వాళ్ళు కూడా సంతోషంతో ఒప్పుకున్నారు. ప్రధానోపాధ్యాయుల అనుమతితో ప్రార్థన సమయంలో "పాఠశాల పత్రిక" విషయాన్ని ప్రకటిద్దామని నిర్ణయం తీసుకున్నారు. పత్రిక నిర్వహణకు సంబంధించిన విషయాల గురించి కూడా చర్చించుకున్నారు.

✪ ✪ ✪

ప్రార్థన సమయం కంటే ముందే ప్రధానోపాధ్యాయుల దగ్గరికి వెళ్లి సందీప్ తన మిత్రులతో మాట్లాడిన విషయమంతా చెప్పాడు. ప్రధానోపాధ్యాయుడు చాలా సంతోషంతో పత్రిక "రూపకల్పన"కు అనుమతి ఇచ్చాడు. పవన్ ప్రకటన చేశాడు ఇలా–

"అందరికీ శుభోదయం. మనందరికి సంతోషకరమూ శుభకరమైన ప్రకటన. మన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మనం మన పాఠశాల పక్షాన పత్రికను మొదటిసారిగా తయారుచేసుకోబోతున్నాం. మన రచనలతోటే ఈ పత్రిక సిద్ధమౌతుంది. ఇందులో కథలు, హాస్య సంఘటనలు, వ్యాసాలు, జాతీయాలు, పొడుపుకథలు, సామెతలు, సూక్తులు, జీవిత చరిత్ర, ఆత్మకథ, గేయాలు, పద్యాలు చిట్టికవితలు మొదలైన విభాగాలు ఉంటాయి. మీకు ఇష్టమైన విభాగానికి సంబంధించిన మీ రచనలను ఆగస్ట్ 26వ తేదీ లోగా మన మిత్రులకు అందించాలి.

| | | |
|---|---|---|
| కథలు, హాస్య సంఘటనలు | – | కే.సందీప్, 9వ తరగతి. |
| వ్యాసాలు | – | జి.పవన్, 8వ తరగతి |
| ఆత్మకథలు, జీవిత చరిత్రలు | – | కే.కార్తిక్, 9వ తరగతి |
| గేయాలు, చిట్టి కవితలు | – | శ్రీనివాస్, 8వ తరగతి |
| పద్యాలు | – | లలిత, 10వ తరగతి |
| జాతీయాలు, పొడుపుకథలు సామెతలు, సూక్తులు | – | ప్రజ్ఞ, 10వ తరగతి |



ఈ రాత పత్రిక ఆవిష్కరణోత్సవం గురుపూజోత్సవం రోజున అంటే సెప్టెంబర్ ఐదో తేదీన జరుపుకుందాం. దీనికి మనందరం కలిసి పనిచేద్దాం. ఈ ప్రకటనకు అనుమతి ఇచ్చిన ప్రధానోపాధ్యాయులకు ధన్యవాదాలు.

ఈ ప్రకటన విన్న పిల్లల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. పాఠశాలలో ఎక్కడ చూసినా దీన్ని గురించే చర్చ. అందరూ వారి మెదళ్ళకు, కలాలకు పనిచెప్పారు. వారి రచనలను ఆయావిభాగాల వ్యక్తులకు ఆగస్ట్ 26వ తేది లోపలే ఉత్సాహంతో అందించారు.

✪ ✪ ✪

సందీప్ మిత్రబృందంతో కల్సి మంచి రచనలను ఎంపిక చేయడం, ఎంపికైన వాటికి శుద్ధ ప్రతులను తయారుచేయడంలో మునిగిపోయాడు. ఈ పనిచేయడానికి వారు పాఠశాల పనివేళలు కాకుండా ఇతర వేళలను ఎన్నుకున్నారు. అవి ఉదయం ఎనిమిది గంటల నుండి తొమ్మిది గంటల వరకు మరియు సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటలవరకు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు స్వీకరిస్తూ యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. శుద్ధప్రతులను తయారుచేయడానికి చక్కని దస్తూరి ఉన్న ఐదు మంది మిత్రులను, బొమ్మలు గీయటానికి, డిజైన్లు చేయడానికి కలిపి నలుగురు మిత్రులను ఎంపిక చేసుకున్నారు.

పత్రికకు అవసరమైన కాగితాలను, బొమ్మలకు అవసరమైన రంగులను, బైండింగుకు అవసరమైన సామగ్రిని ప్రధానోపాధ్యాయులు వారికి అందించారు.

ప్రతి విభాగానికి చెందిన రచనలను క్షుణ్ణంగా చూస్తూ అందరికీ ఆమోదయోగ్యమైన వాటిని పత్రికకు స్వీకరించారు. ఎవ్వరూ ఎలాంటి పక్షపాత బుద్ధిని ప్రదర్శించకుండా నిజాయితీగా వ్యవహరించారు. సెప్టెంబర్ రెండవ తేదీకల్లా పాఠశాల పత్రికను సిద్ధం చేసుకున్నారు. దానికి "జాబిల్లి" అనే పేరు పెట్టారు.

మూడో తేదీనాడు వారి గ్రామంలో ఉండే పెద్దవారి దగ్గరికెళ్లి పుస్తకావిష్కరణోత్సవానికి రమ్మని ఆహ్వానించారు. ఆహ్వాన పత్రికను కూడా వారే తయారుచేసారు. పాఠశాల యాజమాన్య సంఘ అధ్యక్షుడిని ఆత్మీయ అతిథిగా ఆహ్వానించారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్‌ను ఆహ్వానించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులందరినీ ఆహ్వానించారు. సెప్టెంబర్ నాల్గో తేదినాడు పాఠశాలలో పుస్తకావిష్కరణ సభ ఏర్పాట్లను చూసుకున్నారు. కార్యక్రమ నిర్వహణ విధానాన్ని గూర్చి చర్చించుకొని, కార్యక్రమ సరణిని సిద్ధం చేసుకున్నారు.

✪ ✪ ✪

అనుకున్న సెప్టెంబర్ ఐదో తేది రానే వచ్చింది. పాఠశాల అంతా చాలా సందడిగా తయారైంది. పిల్లలందరిలోనూ నూతనోత్సాహం తొణకిసలాడుతోంది. నిర్ధారిత సమయానికి సభ ప్రారంభమైంది. ఈ సభ నిర్వహణ కూడా పిల్లలే చేయడం అందరినీ ఆశ్చర్యచకితులను చేసింది.

సందీప్ వేదికపైకి వచ్చి ఈ పత్రిక నిర్మాణానికి పురిగొల్పిన పరిస్థితులను, తన మిత్రుల చేదోడు వాదోడును, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయుల సహాయ సహకారాల గూర్చి చక్కగా వివరించాడు. భవిష్యత్తులో పాఠశాల గొప్పతనాన్ని ఇనుమడింపజేసే కార్యక్రమాల నిర్వహణాంశాల గురించి తెల్పాడు. సందీప్ మాటలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఎవరి మనసులో వారు ఈ బుడతల తెలివిని మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నారు.

సందీప్ తర్వాత కార్తిక్ ఆనంద భాష్పాలతో తన మిత్రుడైన సందీప్‌ను ప్రశంసిస్తూ, పత్రికా నిర్మాణం చేయడం ఈ పాఠశాల తమకు కల్పించిన భాగ్యంగా అభివర్ణించాడు. పత్రికను సిద్ధం చేయటంలో సూచనలనందించిన వారిని, సహాయ సహకారాలనందించిన వారిని ఎప్పటికీ మరచిపోలేమని అన్నాడు. అందరి అండదండలుంటే వచ్చే సంవత్సరం మరో పత్రికను కూడా తయారుచేస్తామని ప్రకటించాడు. ఈ పాఠశాలలో పత్రికానిర్వహణ ఎప్పుడూ జరగాలనే కోరికను వెలిబుచ్చాడు. సభంతా చప్పట్లతో మారుమోగింది.

సభాధ్యక్షులైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కష్టపడితే ఫలితం తప్పక లభిస్తుందని, మన మేధస్సును సమాజానికి హితానికి, పది కాలాలపాటు నిలిచిపోయేలా ఉపయోగించాలని అన్నారు. 'ఐకమత్యమే మహాబలమని, అది విజయానికి తోడ్పడుతుందని మీరు నిరూపించారు. ఎలాంటి మంచి పనులకైనా ఈ పాఠశాల మీకు వెన్నుదన్నుగా ఉంటుంద'ని హామీ ఇచ్చారు. ఈ మాటలు విన్న పిల్లల సంతోషానికి అవధుల్లేవు. హర్షధ్వానాలు చేశారు.

ఆత్మీయ అతిథి పాఠశాల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఉపేందర్ వర్మ పిల్లలను బహుధా ప్రశంసించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను కీర్తించారు. ఇలాంటి వాతావరణం దేశమంతటా ఉంటే ప్రపంచంలో మన దేశమే అన్నింటా అగ్రగామిగా ఉంటుందని అన్నారు.

'పుస్తకావిష్కరణ'ను గ్రామసర్పంచ్ చేశారు.

ఈ పుస్తకాన్ని అచ్చురూపంలోకి తేవడానికి ఐదువందల పుస్తకాలకు అయ్యే ఖర్చు తాను భరిస్తానని సర్పంచ్ అన్నారు. ఆ వెనువెంటనే పాఠశాల యాజమాన్య సంఘం అధ్యక్షులు మరో ఐదువందల పుస్తకాల ఖర్చు తనదే అని ప్రకటించడంతో పాఠశాల యావత్తూ ఆనందసంద్రంలో మునిగిపోయింది.

సభకు వచ్చిన పెద్దలందరూ పిల్లలను ఆశీర్వదించారు, అభినందించారు. ఆవిష్కరణతో మురిసిపోయారు. సభ ముగిసింది.

తెల్లారి దిన పత్రికలో "జాబిల్లి" వార్త ఓ సంచలనంగా ప్రకటించబడింది. రాష్ట్రమంతా దీని గురించే చర్చ. ప్రతి పాఠశాలలోను పిల్లల నూతనోత్సాహానికి ఈ వార్త నాంది పలికింది. ద్వారం బయట నిల్చొని ఆలోచించిన సందీప్ కోరిక ద్వారాలను తన్నుకొని బయటకెగిసిపడి చైతన్యానికి ప్రతీకగా నిల్చింది.

## ఇవి చేయండి

### I. వినడం-మాట్లాడడం



1. మీకు తెలిసిన దినపత్రికల పేర్లు చెప్పండి.
2. దిన పత్రికలో ఏ ఏ వార్తలు ఉంటాయో చెప్పండి. ఈ రోజు పత్రికలోని ఒక ముఖ్యమైన వార్తను చెప్పండి.
3. తెలుగులో ప్రచురణ అవుతున్న కొన్ని బాలల పత్రికల పేర్లు చెప్పండి ?

### II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.


అ) ప్రధానోపాధ్యాయులు పిల్లలనుద్దేశించి ఏమని సందేశమిచ్చారు?

ఆ) సమావేశంలో సందీప్ ఏం మాట్లాడాడు?.

ఇ) పత్రిక ఆవిష్కరణ సమావేశంలో ఎవరెవరు పాల్గొన్నారు?

ఈ) పత్రిక రూపకల్పన గురించి కార్తిక్ ఏమని చెప్పాడు?

## 2. కింది పేరాలను చదివి మూడు ప్రశ్నలు - తయారు చేయండి.



ఆ మర్నాడు తాము రూపొందించిన 'జాబిల్లి' పత్రిక గురించి ఓ ప్రముఖ పత్రికలో చిత్రాలతో సహా ప్రచురించిన వార్తాంశాన్ని చూసి పిల్లలందరూ ఆనందించారు. వారి తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు. వార్తాపత్రికలోని ఈ అంశం ఒక సంచలనమయింది. మరికొన్ని పాఠశాలల్లో చిట్టిపత్రికల ఆవిష్కరణకు ఆ వార్త నాంది పలికింది.

అ) ..................................................................................

ఆ) ..................................................................................

ఇ) ..................................................................................

## 3. కింది వాక్యాలను పాఠం ఆధారంగా సరిచేసి రాయండి.

ఆ సమావేశానికి శ్రీనివాసరావుగారు అధ్యక్షతవహించారు.

జవాబు :సమావేశానికి ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు.

అ) పత్రికకై కార్తిక్ విద్యార్థుల నుండి పద్యాలను స్వీకరించాడు.

______________________________

ఆ) పిల్లలు రూపొందించిన పత్రిక పేరు వెన్నెల

______________________________

ఇ) ఆవిష్కరణ సమావేశం సందీప్ ఇంటిలో జరిగింది

______________________________

ఈ) పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుడు మరో వెయ్యి పుస్తకాల ఖర్చు ఇస్తానన్నాడు.

______________________________

## 4. కింది ప్రశ్నలకు పాఠం ఆధారంగా జవాబులు రాయండి.

అ) జాబిల్లి పత్రికను తయారుచేసిన విధానాన్ని రాయండి.

ఆ) ఆవిష్కరణోత్సవ సభలో ఎవరెవరు ఏమేమి మాట్లాడారు?

# III. స్వీయరచన



### కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

అ) జాబిల్లి పాఠం నుండి మీరు ఏమి గ్రహించారో రాయండి.

ఆ) మీ పాఠశాలలో జరుపుకొనే పిల్లల పండుగ గురించి రాయండి.

ఇ) దినపత్రికలో మీకు బాగా నచ్చిన ఒక వార్తను సొంతమాటల్లో రాయండి.

ఈ) మీకు తెలిసిన తెలుగు దినపత్రికల పేర్లు రాయండి.


ఉ) వార్తా పత్రికలో "జాబిల్లి పత్రిక ఒక సంచలనం అయ్యింది" ఎందుకో రాయండి.


ఊ) మీ పాఠశాలలో జరిగిన 'బాలల సభ' గురించి సొంతమాటల్లో రాయండి.

## IV. పదజాలం



**1. కింద ఇచ్చిన అంశానికి సంబంధించిన పదాలు రాసి, ఆ పదాలతో సొంత వాక్యాలు రాయండి.**



ఉదా॥ : చిట్టి పత్రికలో కథలు ఉంటాయి.

అ) ______________________________

ఆ) ______________________________

ఇ) ______________________________

ఈ) ______________________________

ఉ) ______________________________

ఊ) ______________________________

ఋ) ______________________________

**2. కింది ఆధారాలతో ఖాళీలు పూరించండి.**

అ) ప్రతి రోజూ వచ్చే పత్రిక ☐☐ పత్రిక


ఆ) వారానికి ఒకసారి వచ్చే పత్రిక ☐☐ పత్రిక

ఇ) 15 రోజుల కొకసారి వచ్చే పత్రిక ☐☐ పత్రిక

ఈ) నెలకొకసారి వచ్చే పత్రిక ☐☐ పత్రిక

ఉ) పాఠశాలలో వివిధ అంశాలు ప్రదర్శించే పత్రిక ☐☐ పత్రిక

### 3. కింది గళ్ళలో దాగిన బాలల పత్రికల పేర్లు వెతికి రాయండి



| | | | | | |
|---|---|---|---|---|---|
| న | వీ | న | వి | ద్య | వ |
| జా | బ | బొ | జ్ | ప | చ |
| బి | బు | మ్మ | డ | బా | దు |
| ల్లి | జ్జా | రి | మ్ | ల | వు |
| ష | యి | ల్లు | క | మి | శ |
| చం | ద | మా | మ | త్ర | ఈ |

ఉదా॥ నవీనవిద్య

అ) ______________________

ఆ) ______________________

ఇ) ______________________

ఈ) ______________________

ఉ) ______________________

ఊ) ______________________

ఋ) ______________________




## V. సృజనాత్మకత



### కింది వాటిలో ఒకదానిని జవాబు రాయండి.

అ) మీ పాఠశాలలో పిల్లలంతా కలిసి బాలల పత్రికను రూపొందించారు. దీని ఆవిష్కరణకు ఊరి పెద్దలను ఆహ్వానిస్తూ ఒక ఆహ్వాన పత్రికను తయారు చేయండి.

ఆ) మీ పాఠశాలలో నిర్వహించి 'బాలల సభ'కు సంబంధించిన ఒక బ్యానరును తయారు చేయండి.

## VI. ప్రశంస



### కింది వాటిలో ఒక దానికి సమాధానం రాయండి.

అ) మీ పాఠశాల గ్రంథాలయం లోని పుస్తకాలను మీ స్నేహితులతో చదివించుటకు మీరు ఎటువంటి సహకారం అందిస్తారో రాయండి.

ఆ) మీ పాఠశాలలో మీరు మీ స్నేహితులు స్వంతంగా ఒక పత్రికను తయారు చేశారనుకోండి. మీ మిత్రులను అభినందిస్తూ రాయండి.

## VII. భాషాంశాలు



**1. కింది వాక్యంలో ఉన్న అలంకారాన్ని గుర్తించి రాయండి.**

అ) నల్లపిల్లి బల్ల కిందికి మెల్ల మెల్లన వెళ్ళి చల్లని పాలను తాగింది.

**2. కింది అక్షరాలను పలకండి. ఎంత సమయం పడుతుందో చెప్పండి.**

అ) అ, ఇ, ఉ, ఋ, ఎ, ఒ,

క, చి, టె, తు, పృ, శె, జొ

ఘ, ఝ, ఢ, ధ, భ, స, హ

అట్లే కింది అక్షరాలను కూడా పలకండి. ఎంత సమయం పడుతుందో చెప్పండి.

ఆ) ఆ, ఈ, ఊ, ఏ, ఐ, ఔ, అం

కా, చీ, టూ, తృా, పే, శై, జో

గౌ, జం, డం, దం

'అ' లో సూచించిన అక్షరాలు పలకడానికి 'ఆ' లో సూచించిన అక్షరాలు పలకడానికి పట్టే సమయంలో కొంత తేడా కనబడుతున్నది కదూ! కనురెప్పపాటు కాలంలో లేదా చిటికె వేసే కాలంలో ఉచ్చరించే అక్షరాలు 'అ' లోవి. అంతకంటె ఎక్కువ సమయం తీసుకునే అక్షరాలు 'ఆ' లోవి.

- మరి వీటిని గుర్తు పట్టేందుకు మనవాళ్ళు గుర్తులను ఏర్పాటు చేశారు. ఆ గుర్తులేమిటో చూడండి. రెప్పపాటు కాలంలో పలికే అక్షరాలు – అంటే మనం హ్రస్వాక్షరాలుగా పిలుచుకొనే అక్షరాలను – "।" గుర్తుతో సూచిస్తాం. ఈ గుర్తును లఘువు అని అంటాం.

**"।" = లఘువు**

- లఘువు సమయం కంటే ఉచ్చారణకు ఎక్కువ సమయం అవసరమయ్యే అక్షరాలను "U" గుర్తుతో సూచిస్తాం. ఈ గుర్తును గురువు అంటాం.

**"U" = గురువు**

లఘువు అంకెల్లోని 1ని. గురువు ఆంగ్ల అక్షరాల్లోని U ను పోలి ఉంటాయి.